VISALAANDHRA, VIJAYAWADA—Phone No. 376

రిజిష్టర్డు నెం. 6097. 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 2 ★ విజయవాడ : బుధవారం; మే 6, 1953 ★ సంచిక 50

205291

ఢిల్లీ పత్రికపై సభాధిక్కార నేరం

నగ్య తీసుకోనవసరంలేదని స్పీకర్ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5

స్టేట్స్‌మాన్‌లో కార్యక్రమాలకు సంబంధించిన అధికారయుత రిపోర్టును "స్టేట్స్‌మన్" పత్రిక ప్రచురించడం సభాధిక్కారమని ఖండన కలదని శ్రీ కాలనీపాలవాలూరు ప్రకటించిన నేపథ్యంలో నవసరంలేదని స్పీకర్ నిర్ణయించింది. "స్టేట్స్‌మన్" పత్రిక నిర్ణయం ఒక ప్రమాదకర ఉదాహరణగా తాము భావిస్తున్నట్లు అధ్యక్షులవారు వ్యాఖ్యానించినట్లు పత్రికలు పేర్కొంటున్నాయి. ఈ వ్యవహారం ఇక ముందు తీసుకోనవసరంలేదని స్పష్టపరచిన పిమ్మట కౌన్సిల్ ఈ విషయం తీసుకుంది.

పాకిస్తాన్ యుద్ధఖైదీల బాధ్యత

ఇండియాపై పాకిస్తాన్ల హర్షం

న్యూఢిల్లీ, మే 5

తమ స్వదేశాలకు వెళ్ళ నిరాకరించే కొరియా యుద్ధఖైదీల బాధ్యతను స్వీకరించనందుకు కృతజ్ఞతా పూర్వకంగా అమెరికా పాకిస్తాన్‌ని సూచించినట్లు భారతప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది. భారతప్రభుత్వం విదేశాంగ శాఖ కార్యదర్శి ఇలా అన్నారు. ఈ బాధ్యత స్వీకరించడానికి తమ కిష్టమైనంగా లేనందువలన పాకిస్తాన్ ప్రధాని నెహ్రూకు కృతజ్ఞతలు తెలిపినట్లు కరాచీ వార్తలు.

ఆంధ్రలో కాంగ్రెస్‌పాలన స్థాపనకు ప్రకాశం, రంగాల మద్దతు

భారత - పాకిస్తాన్‌ల మధ్య పాస్‌పోర్టులు

రద్దుచేసే సమస్యలేదని ప్రజాసభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, మే 5

ఉభయదేశాల మధ్య కొంతవరకు పరిస్థితులు బాగుపడినాయి గాబట్టి ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య పాస్‌పోర్టు విధానం రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి కలదా అన్న డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రశ్నకు సమాధానంగా ఈవేళ ప్రధాని నెహ్రూ పాస్‌పోర్టు విధానం రద్దుచేసే సమస్య అసలు లేనేలేదన్నారు.

అసలీ సమస్య ఇంతవరకు ఉదయించలేదనీ, ఇకముందుకూడా ఉదయించదనీ చెపుతూ ఆయన యింకా ఇలా అన్నారు:

సాధారణంగా రెండు విదేశాల మధ్య పాస్‌పోర్టు విధానం ఉంటుంది. ఎప్పటికైనా వీసా పత్రాల పద్ధతి లేకుండా చేయవచ్చును గాని రెండు విదేశాలమధ్య ప్రయాణాలకు తప్పకుండా పాస్‌పోర్టులుండటం మామూలైంది. పాస్‌పోర్టు అనేది మరొక దేశాన్ని గుర్తించడం లాటిది.

ఇండియా-పాకిస్తాన్‌ల పాస్‌పోర్టు సమావేశ నిర్ణయాలను గురించి శ్రీ రిపాంగ్ కేసాంగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని నెహ్రూ పై విషయాన్ని తెలిపారు. అయితే ప్రధాని సమావేశ నిర్ణయాలను బయటపెట్టడానికి నిరాకరించారు.

తటస్థ దేశాలుగా ఇండియా లేక పాకిస్తాన్

ఏదైనా సమ్మతమేనని చర్చిల్

లండన్, మే 4

తమ స్వదేశాలకు పోనిరాకరించే కొరియాయుద్ధఖైదీల సంరక్షించే బాధ్యతను అప్పగించడానికి ఇండియాగాని, పాకిస్తాన్‌గాని తటస్థదేశాలుగా పేర్కొనటానికి తమకంగీకారమేనని అమెరికాకు బ్రిటన్ తెలియజేసింది.

ఈ విషయాన్ని బ్రిటిష్ ప్రధాని చర్చిల్ పార్లమెంటులో తెలియజేశాడు. ఆశియాదేశాన్ని తటస్థదేశంగా అంగీకరించబోమని జనరల్ విలియమ్‌హారిసన్ (అమెరికా) అంగీకరించ నిరాకరించాడన్న వార్త నిజమా అని ప్రశ్నించగా, చర్చిల్ ఇలా సమాధానమిచ్చాడు.

"ఐక్యరాజ్యసమితి సైనికాధికారులు నిరాకరించలేదు. హారిసన్ ప్రకటనను తప్పుగా ప్రకటించినట్లు నాకు తెలియజేశారు. తటస్థదేశంగా ఏదో ఒక దేశాన్ని పేర్కొనే వరకూ ఐక్య రాజకీయ సైనికాధికారులకు తామిదివరలో సూచించిన స్విట్జర్లండ్ తప్ప మరొక గత్యంతరం లేదన్నారు."

ఇండియా, పాకిస్తాన్‌లలో ఏదైనా తటస్థదేశంగా పేర్కొనడానికి తాము సమ్మతించుతున్నట్లు అమెరికా బ్రిటనుతెలియజేసిందనిచర్చిల్ అన్నాడు పాకిస్తాన్ తటస్థదేశంగా జనరల్ హారిసన్ పేర్కొన్నట్లు ప్రకటించబడిన వార్తను మాచానన్నాడు.

నేపాల్ విదేశాంగ మంత్రి రాజీనామా

ఖాట్మండూ, మే 4

నేపాల్ విదేశాంగమంత్రి సర్దార్ నరేంద్రమణి దీక్షిత్ తన పదవికి రాజీనామా నిచ్చాడు. ఈ రాజీనామా అనారోగ్య కారణాలచేతనే యివ్వబడిందట.

ఈయన స్థానంలో, లండన్‌లోని నేపాల్ రాయబార కార్యాలయంలో కార్యదర్శిగా ఉండిన రాయప్రసాద్ మహాజన్‌ను నియమించుట.

వ్యవసాయకూలీ మహాసభలో సుందరయ్యగారి తీవ్రనిరసన

ప్రజలు అప్రమత్తతతో వీరికుట్రలు భగ్నంచేయాలని హెచ్చరిక

['విశాలాంధ్ర' విలేఖరి]

రేపల్లె, మే 5

ఆంధ్రరాష్ట్రావతరణలో తాము కంటున్న కలలన్నీ సఫలమౌతాయని తెలుగుప్రజలు పెట్టుకున్న కొండంత ఆశను వమ్ముచేసి, తిరిగి కాంగ్రెసు కసాయిపాలనను ప్రతిష్ఠింపచేయాలని జరుగుతూన్న కుయత్నాలను ఆంధ్రులుభగ్నంచేయాలని విశాలాంధ్ర ప్రజానాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు నిన్నరాత్రి యిక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

గత మూడురోజులుగా యిచ్చట జరుగుతున్న ద్వితీయ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ మహాసభ సందర్భంలో నిన్న రాత్రి యిచ్చట జిల్లాబోర్డు హైస్కూలు ఆవరణలో బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. సభకు చుట్టుపట్ల గ్రామాలనుండి యితర తాలూకాలనుండి దాదాపు 20 వేల మంది ప్రజలు హాజరైనారు. ఎండ తీక్షణంగా వున్నప్పటికీ ఆ రేళ్ళ అనంతరం జరుగుతున్న తమ మహాసభను జయప్రదంచేసి తీరాలనే దృఢసంకల్పంతో వేలాది రైతు కూలీలు కాలినడకను, తదితర మార్గాలద్వారాను సభకు వచ్చారు. అరుణపతాకాలతోను నినాదాలతోను అలంకరించబడిన 4 కూలీ ప్రభలుకూడా వచ్చాయి. మధ్యాహ్నం 2 గంటలకు తెనాలినుండి ఇంజను మొదలుకొని చివరి కంపార్టుమెంటు వరకు ఎర్రజెండాలు ధగధగలతో భుగభుగమంటూ రైలుబండి అరుదెంచింది. అదొక 'రెడ్ స్పెషల్'. బండినిండా క్రిక్కిరిసిన జనం.

ఓ రేగింపు

3 గంటలవుతుండే రేపల్లె బజార్లన్నీ జన సమ్మర్దంతో కిటకిటలాడిపోయాయి. ఎక్కడ చూచినా ఇసుక వేస్తేరాలని జనం. ప్రతినిధుల సమావేశం ముగిసిన వెంటనే 6 గంటలకు మహాసభా ప్రదేశాన్నుండి 2 వేలతో పెద్ద వూరేగింపు, ముందు భాగంలో 'అరుణ ప్రభల' నినాదాలు, జయజయధ్వానాలు కాంగ్రెసు కసాయి పాలనలో తీవ్ర నిర్బంధానికి గురిపైన తాలూకాలలో రేపల్లె తాలూకా ఒకటి. 1948 - 50 సంవత్సరాలమధ్య కాలంలో క్రోధంతో హృదయాలు భగభగ మండుతున్నా, వైశాఖిక నిర్బంధాలను సహించిన తాలూకా వ్యవసాయకూలీవర్గం, యిప్పుడు మరల ఇనుమడించిన ఉత్సాహంతో ఒక పర్వదినంగా సభను జరుపుకున్నారు.

ఊరేగింపు అనంతరం 8 గంటలకు బహిరంగసభ ప్రారంభమైంది. నేదురుపల్లి రాష్ట్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కాసేటి మోహనరావు, గుంటూరు బాపనయ్యగార్లు విశాలాంధ్ర ప్రజానాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, అఖిల భారతరైతుమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు, ఎనిమిదేళ్ళ అజ్ఞాతవాసానంతరం యిటీవలనే బయటకు వచ్చిన తెలంగాణా కమ్యూనిస్టు నాయకులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డా నరసయ్య, హైదరాబాద్ శాసనసభ్యులు శ్రీ టి. నరసింహులు, పంజాబ్ కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ పండిట్ రామకిషన్ ప్రభృతులు ఆసీనులైనారు.

మహాసభ ప్రారంభకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు బహిరంగ సభలో ప్రసంగించుతూ విశాలాంధ్రలో ప్రజారాజ్య స్థాపనకోసం అసువులుబాసిన 4000 మంది అమరవీరులకు జోహార్లర్పించారు. ప్రధానంగా రేపల్లె తాలూకా వాస్తవ్యులైన ముప్పిడి వెంకటపతి, [illegible] అల్లాబకాష్ [illegible]

ఘట్టాలను వివరించుతూన్నప్పుడు నేలాది సభికులు వారి త్యాగానికి జోహార్లర్పించారు. కమ్యూనిస్టులకు మంచి పలుకుబడి వస్తుందని వాపోయే కాంగ్రెసు నాయకులకు జవాబుగా, అందుకుకారణం కమ్యూనిస్టుల త్యాగం, ప్రజాసేవ యిదే నన్నారు.

వారింకా యిలా అన్నారు:

"దశాబ్దాలుగా మన ప్రజలు కలలు గంటున్న ఆంధ్రరాష్ట్రం అవతరించనున్నది. మన రాష్ట్రం మనకుంటే, భూ సంస్కరణలు అమలు జరుపవచ్చునని, ప్రాజెక్టుల నిర్మించుకొని కరువు కాటకాలను పారద్రోలవచ్చునని చేనేత, గీత కార్మికుల నిరుద్యోగం నిర్మూలించవచ్చునని, తమ బిడ్డలకు చదువు సంధ్యలు నెప్పించుకోవచ్చునని యింకెన్ని విధాలుగానో మన తెలుగు ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ఇవి కేవలం పేరాశలుగా నేగాదు; అలా మన ప్రజలు వింటటానికి గట్టి ఆధారాలున్నాయి.

ప్రజలు ఆశించినదానికి ఫలితమిదేనా ?

జనరల్ ఎన్నికలతో 140 మంది ఆంధ్ర శాసనసభ్యులలోను కాంగ్రెసుకు లభించింది 40 స్థానాలు మాత్రమే. ఆరేళ్ళపాటు ఆంధ్ర ప్రజలపై అంగులేని అత్యాచారాలు జరిపిన వైశాఖిక కాంగ్రెసు ప్రభుత్వం పోయి, దాని స్థానంలో ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలు ఆశించారు. కాని రేపు అక్టోబరు 1 వ తేదీన జరుగబోయేదేమిటి? ఏ కాంగ్రెసు ప్రభుత్వాన్ని గత ఎన్నికల్లో మన ప్రజలు చిత్తుగా ఓడించారో, ఆ కాంగ్రెసు ప్రభుత్వాన్నే తిరిగి నూతనాంధ్ర రాష్ట్రంలో కట్టెక్కించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ పరిస్థితికి కారణం, బాధ్యతి ఎవరిది? అని మనం పరిశీలించాలి. ఎన్నికలలో ప్రజలచ్చిన వాగ్దానాలను దిగమింగి, ప్రజాద్రోహానికి ఒడిగట్టిన పార్టీలు, నాయకులే యిందుకు పూర్తి

(మిగతా 4 వ పేజీలో)

తెలంగాణా అజేయం

అరుణపతాకాన్ని ప్రతిష్ఠాపనజేస్తూ శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఉద్ఘాటన

రేపల్లె, మే 5

తీవ్రనిర్బంధ విధానంద్వారా రైతు కూలీ ప్రజా ఉద్యమాలను అణచివేద్దామని కాంగ్రెసు నాయకులు అనుకుంటే అది కేవలం వారి భ్రమగానే వుండిపోగలదని నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర స్వయసాయకూలీ మహాసభలో జెండా ప్రతిష్ఠాపన జేస్తూ తెలంగాణా కమ్యూనిస్టు అగ్రనాయకుడు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు హెచ్చరికచేశారు.

శ్రీ నరసింహారెడ్డిగారు గత ఎనిమిదేళ్లుగా అజ్ఞాతవాసంలో వుంటూ తెలంగాణా రైతు, కూలీ ఉద్యమాలను నిర్మించి, వారి పోరాటాలకు నాయకత్వం వహించి నడిపారు. నైజాం పోలీసులు ఈయనను పట్టుకోడానికి అనేక ప్రయత్నాలు జరిపి విఫలమయ్యారు. కాంగ్రెసు వారు అధికారంలోకివచ్చిన తరువాత కూడా ఈయన అజ్ఞాత వాసంలో ఉండవలసి వచ్చింది. ఇటీవల మే దినోత్సవం నాడే ఆయన బయటకు వచ్చి మొట్ట మొదటి సారిగా నికింద్రాబాద్ నగరంలో జరిగిన మే దినోత్సవ బహిరంగ సభలో ప్రసంగించారు.

వీర తెలంగాణా ప్రజానీకానికి అరుణపతాకాన్ని ప్రతిష్ఠాపన చేయడానికి శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు లేవగానే సభలో జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. "వీర తెలంగాణ వర్ధిల్లాలి" అనే నినాదంతో సభంతా మారుమ్రోగింది.

శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు రైతుసంఘ జెండాను ఎగురవేస్తూ యిలా క్రింది విధంగా ఉపన్యసించారు:

"ప్రజల విశ్వాసంతోను [illegible]

తెలంగాణా రైతాంగ పోరాటం యీ పతాకచ్ఛాయలలోనే జరిగింది. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా భూమి పంపక విధానం యీ జెండా నీడనే అమలుజరిగింది. ఆంధ్ర తెలంగాణాలలోని వందలాది, వేలకొలదీ పేద ప్రజలు బిడ్డలు పవిత్రపోరాటంలో యీ జెండా ధరించే ప్రాణాలు విడిచారు.

న్యాయమైన తెలంగాణా పోరాటంపై దిక్కుమాలిన అభాండాలు వేసి, కాంగ్రెసు నాయకులు విషప్రచారం గావించారు. కాని తెలంగాణా ప్రజల నైతిక్యం సాటిలేనిది. గత ఎన్నికలలో యీ కుట్రకు ప్రచారానికి జవాబుగా నేను పుట్టి పెరిగిన నల్లగొండ జిల్లాలో ఉన్న 14 స్థానాలలోను కాంగ్రెసును ప్రజానీకం చిత్తు చేసింది.

శాంతిస్థాపన్న తెలంగాణా రైతు గెరిల్లాలు, కమ్యూనిస్టుపార్టీ ఆయుధాలు స్వాధీనం చేశారు. దీనికి ప్రతిఫలం కాంగ్రెసు ప్రభుత్వం ఏమి యిచ్చింది? గూండాదాడులు పోలీసు దౌర్జన్యాలు, భూములనుండి గెంటుట [illegible] అక్రమచేసులు, [illegible]

లావోస్‌లో ఫ్రెంచివారికి కొత్త ప్రమాదం

దక్షిణదిక్కుగా ప్రజాసేనల పురోగమనం

వియంతియాన్, మే 4

లావోస్ ప్రజావిముక్తి సేనలు దక్షిణంగా సయాం సరిహద్దువైపు దండెత్తి, తాథోమ్ అనే ప్రదేశాన్ని సమీపించుకొన్నాయి. ఇది లావోస్ - సయాం సరిహద్దుగా ఉన్న మెకాంగ్ నది సమీపంలో ఉంది.

ఈ పురోగమనంతో లావోస్ ప్రజాసేనలు మెకాంగ్ నదిమీదికి రాగలవు. ఆ తరువాత, ప్రభుత్వ కార్యాలయాల కేంద్రమయిన వియంతియాన్ నగరంమీదికి ఆ సేనలు సులభసాధ్యంగా పురోగమించగలవని ఫ్రెంచివారి కంగారు. ఈ నగరం నార్వెత్‌కి కొంచం పడమరగా ఉంది.

లావోస్ ప్రజాసేనల నిర్బంధణ ఉత్తరభాగానికే పరిమితమై ఉంటుందని ఇంతవరకు తామనుకున్నామనీ; కాని తాథోమ్ ఆక్రమణతో ఆఅంచనా పూర్తిగా తప్పని తేలిందని ఫ్రెంచివారంటున్నారు.

30 వేల సైనికులతో లావోస్ ప్రజాసేనలు, నాలుగు ముఖాలుగా వ్యూహంపన్ని తమ విముక్తి యుద్ధం ప్రారంభించాయనీ, ఈ సేనలు ఇప్పటికిప్పుడే దేశం మధ్యలో వ్యాపించుకు పోయాయనీ, మిలిటరీ వర్గాల అంచనా.

రాజధాని నగరమైన లువాంగ్ ప్రబాంగ్ వద్ద లావోస్ ప్రజాసేనలు పది పటాలాలు కేంద్రీకరింపబడ్డాయని అనుకుంటున్నారు. సంవాసరి ఆ నగరం మీద ముట్టడి ప్రారంభం కానందువల్ల, ఫ్రెంచివారికి తమ బలాన్ని ఫ్రెంచుకునే అవకాశం దొరికిందట. కాని, నగరం చుట్టూ అరణ్య మయమయిన కొండలున్నాయనీ, ఇవి లావోస్ ప్రజాసేనలకే అనుకూలంకాని, తమకు కావనీ ఫ్రెంచివారి కంగారు.

ఇది ఇలాఉండగా, మరోముఖంగా ప్రజాసేనలు వియంతియాన్ వైపు చొచ్చుకు పోతున్నాయి.

8 వ శ్రేణి మెకాంగ్ నది సయాం సరిహద్దు ప్రాంతాన్ని దాటి కాంబోడియా రాష్ట్రంలోకి ప్రవేశించే చోటనున్న పాక్‌సాన్ వైపు సాగుతూంది. ఈ ప్రాంతంలోనే, సయాంలో వున్న 60 వేల ఇండోచైనా కాందిశీకులకు లావోస్ సేనలకు సంబంధం ఏర్పడవచ్చునని ఫ్రెంచివారి గాభరా. నాలుగవ శ్రేణి ఉత్తరాన ప్రజాసేనల అధీనంలో వున్నసాయువావద్ద, సట్లయి మార్గాల రక్షణలో నిమ్మనై ఉందట.

ఐ. రా. సమితికి ఫిర్యాదు చేస్తారట

తమ దేశంపై పరాయిదేశం దురాక్రమణ సాగుతున్నట్లు తన ప్రభుత్వం త్వరలోనే ఐక్యరాజ్యసమితికి ఫిర్యాదు చేయవచ్చునని, లావోస్‌లోని ఫ్రెంచి కీలుబొమ్మ ప్రభుత్వ ప్రధాని ఈ వేళ ప్రకటించాడు.

తక్కిన దేశాల సహాయాన్ని తాము కోరదలచుకోలేదని, ఫ్రెంచివారే మా దేశరక్షణ విషయంలో పూర్తి అధికారం ఇచ్చారనీ అతి నన్నాడు.

తెలంగాణా ప్రజలు అజేయులు

కాని ఎంత నిర్బంధవిధానం రాజ్యం చేస్తున్నా, నల్లగొండజిల్లా రైతాంగం నేటికీ తమ హక్కుల రక్షణకు దృఢంగా నిలబడ్డారు. ఈ పాపానికి గాను బూర్జువా ప్రభుత్వం రైతులపై కత్తిగట్టింది. తాము చేసిన చట్టాలనే ధిక్కరించిన జమీందార్లను బిడిచిపెట్టి, చట్టప్రకారమే తమ హక్కుల రక్షణకు పూనుకొన్న రైతులపై కేసులుపెడుతోంది. అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా, హోం మంత్రి బిందూ ఆదేశానుసారం నేటికీ బహిరంగంగా వచ్చిన నాయకులను, గెరిల్లా వీరులను అరెస్టుచేయడం, హింసించడం జరుగుతూనే వుంది. బూర్జువా ప్రభుత్వం యీ మోసపూరిత కుటిల విధానాలద్వారా రైతు వుద్యమాన్ని అణచలేదు బూనుకుంటే, అది విఫలమై తీరుతుందని ఉద్ఘాటిస్తున్నాను. నేల మిలటరీతో, కాట్టడబ్బుతో సాధించలేకపోయారు, యిప్పుడు ఈ కుటిల విధానం సాధించుకుందని కాంగ్రెసు నాయకులు అనుకుంటే అది కేవలం భ్రమ అని రుజువు అవుతుంది.

ఆయుధాలు ప్రధానంగాదు

అనంతరం నల్లగొండ జిల్లా ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ దొడ్డా నరసయ్యగారు మహాసభలో సందేశమిస్తూ, యిలా అన్నారు.

"తెలంగాణాలో నిర్మాణరూపంలో వ్యవసాయ కూలీ ఉద్యమం లేకపోయి నప్పటికీ, గెరిల్లా పోరాటంలో శ్రీమత్తు వ్యవసాయ కూలీలు వేలకొలదిగా పాల్గొన్నారు. మొదటిసారిగా సూర్యాపురంలో ఆంధ్ర మహాసభ పేరుకంటే పెట్టినాకిరి నిర్మూలన మొదలయిన వ్యవసాయ కూలీలడిమాండ్లు [illegible] తరువాత నేటివరకు తెలంగాణాలో అభివృద్ధమైన రైతు కూలీ ఐక్యత పెరుగుతూ వచ్చింది.

కాని కాంగ్రెసు ప్రభుత్వం యీ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి నేడు [illegible] నిర్బంధం ప్రయోగిస్తోంది. నల్లగొండ [illegible] కోర్టులోనే ఈనాడు [illegible] కేసులు నడుస్తున్నాయి. వీనిని సమర్థించుకొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు [illegible] యింకనూ ఆయుధాలున్నాయని అభాండాలు వేస్తున్నాయి. దేశ [illegible] స్పష్టం చేశారు. [illegible] ప్రజాసమస్యలు, రైతులకోర్కెలు-యివే ప్రధానమైనవి. ఆయుధాలున్నా, లేకున్నా తమ హక్కులకోసం ప్రజలు పోరాడి విజయం సాధించుతారు."

పోరాటలక్ష్యం

తరువాత పంజాబ్ కిసాన్ సభ అధ్యక్షులు పండిట్ రామకిషన్ ఆంధ్ర తెలంగాణా అమర వీరులకు జోహార్లర్పించారు. పంజాబ్ రాష్ట్రంకోసం తాము సాగిస్తున్న [illegible] ఆంధ్ర, [illegible] ఉద్యమాలు ఆదర్శప్రాయమన్నారు.

వేలాది రైతు కూలీ నాయకులను హత్యచేసి, వారి సమాధులను కూడా అగౌరవపరచే కాంగ్రెసు ప్రభుత్వాలు, కోటులకు పాలాలకు పరామర్శలు నిర్మించుతోందని, ప్రజలపై సాగించిన దురాక్రమణకృత్యాలకు ఏనాటికైనా కాంగ్రెసు నాయకులు సమాధానం చెప్పుకోవలసి వుంటుందని, పండిట్ [illegible]

[illegible]

దక్షిణ భారతదేశమంతా ఒకే ప్రాంతంగా ఉండాలి

ఒకే గవర్నరు, హైకోర్టు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండాలని అశోకమెహతా సూచన

బొంబాయి, మే 4

దక్షిణభారతదేశాన్ని ఒకేప్రాంతంగా పరిగణించి వివిధ రాష్ట్రాలకు ఒకేగవర్నరు, ఒకేహైకోర్టు, ఒకేపబ్లిక్ సర్వీసు కమీషను ఉండేటట్లు చూడాలని అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి అశోకమెహతా ఒక ప్రకటన చేశారు.

భారతదేశాన్ని వివిధ రాష్ట్రాలుగా పునర్విభజించడానికి, సరిహద్దులను మార్పు చేయడానికి ఇండియా పార్లమెంటు ఒక కమిషన్‌ను నియమించాలని అశోకమెహతా తన ప్రకటనలో సూచించారు. ఆకమిషన్ చేసే నిర్ణయాలు అంతిమ నిర్ణయాలుగా ఉండాలని కూడా ఆయన తెలియజేశారు. వాటికి అందరూ కట్టుబడియుండాలని చెప్పారు.

ఇంకా యిలా అన్నారు:

"ఈ మధ్య దక్షిణ భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం కొరకు ఆందోళన పూర్వకంగా ఎక్కువయింది. ఇప్పుడు బెంగాల్‌లో రాష్ట్ర సరిహద్దులను తిరిగి నిర్ణయించాలనే ఆందోళన కొనసాగుతూంది. భారతదేశ ఐక్యతకు ప్రమాదం కలిగే విధంగా ప్రజల మనస్తత్వం తయారవుతోంది. ఇలాంటి పరిస్థితిని సత్వరంగాను, న్యాయసమ్మతంగాను, కఠినంగాను ఎదుర్కొనవలసియుంది.

"పార్లమెంటు భారతదేశ ఐక్యతను బలీయమొనర్చడానికి, ప్రాంతీయ స్వపరిపాలన యివ్వడానికి తగు చర్యలు తీసుకోవలసియుంది.

"దక్షిణ భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలను నిర్మించేటప్పుడు ఒకే గ్రూపు ఉండేలాగు జాగ్రత్త వహించాలి. పరిపాలనా ఖర్చులు తగ్గేటట్లు చూడ్డానికి, ఐక్యత పెంపొందేటట్లు జాగ్రత్తవహించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

"వివిధ జోన్‌లకు (ప్రాంతాలకు) లేదా వివిధభాషారాష్ట్రాలకు ఒకే గవర్నరు, ఒకే హైకోర్టు, ఒకే పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పరిస్తే, యీ లక్ష్యం సిద్ధిస్తుంది. ఒక్కొక్క రాష్ట్రం మధ్య వ్యవహారాలు జాతీయ భాషల్లో జరిగేటట్లు పూర్తి అవకాశం యివ్వాలి."

పరిశ్రమల అభివృద్ధి కంట్రోల్ బిల్లు : ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 4

సిఫార్సుల సంసంజే నివేదించబడిన పరిశ్రమల (అభివృద్ధి రెగ్యులేషన్) సవరణ బిల్లును ఈవేళ ప్రజాసభ ఆమోదించింది.

చర్చకు వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సమాధానం చెప్పుతూ బిల్లులో సిఫార్సుల సంఘం పెద్దగా మార్పులు చేయలేదన్నారు. ఒక పరిశ్రమను ప్రభుత్వం తన స్వాధీనంలో అయిదు సంవత్సరాలకంటే అధికంగా ఉంచుకోవచ్చునని సిఫార్సుల సంఘం సిఫార్సు చేసిందన్నారు.

చర్చసందర్భంలో శ్రీ కె.సి.సోదియా (కాంగ్రెసు - మధ్యప్రదేశ్) మాట్లాడుతూ ఏ పరిశ్రమ మేనేజిమెంటునైనా, ప్రభుత్వం వశపరచుకోవచ్చునని ఈ బిల్లులో యివ్వబడిన అధికారాన్ని ప్రభుత్వం అంతగా వినియోగించుకోరాదని కోరారు. మేనేజిమెంటును తీసుకొనే ముందు ఆ పరిశ్రమాధికారులకు తమ విషయాన్ని విపులంగా వివరించుకోడానికి తగిన అవకాశం యివ్వాలన్నారు.

అయిదేళ్లకంటే ఎక్కువ ఒక పరిశ్రమను ప్రభుత్వం తన ఆధీనంలో ఉంచుకోవచ్చునే నవ అంశాన్ని వ్యతిరేకించారు.

శ్రీ [illegible] కె. బాసు (కమ్యూనిస్టు-బెంగాల్) ఈ శాసనాన్ని అవకాశంగా తీసుకొని ప్రభుత్వం నేడు జనపనార వగైరా పరిశ్రమల్లోవున్న "సంక్షోభాన్ని" తొలగించడానికి ప్రయత్నించాలని కోరారు. వేలాది కార్మికులు రిక్రూటు చేయబడి కారుకూలీ చూడాలన్నారు. గుత్త పెట్టుబడిదారులు పరిశ్రమలను వశపరచుకోడానికి వీలులేని విధంగా పరిశ్రమలు అభివృద్ధి అయేటట్లు ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలని శ్రీ బాసు కోరారు.

(మిగతా 4 వ పేజీలో)

వెలువడ్డాయి :

కేంద్రకమిటీ తీర్మానాలు

[illegible] : [illegible]

జిల్లా, తాలూకా కమిటీలకే పంపబడుతాయి.

ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం

బకింగ్‌హాంపేట పోస్టు విజయవాడ 2

" భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము "

విశాలాంధ్ర

6-5-53 బుధవారం

అశోక మెహతా విపరీత ధోరణి

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం యావద్భారత దేశాన్ని ఉర్రూత లూగిస్తూన్న నేటి పరిస్థితుల్లో అఖిల భారత ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యదర్శి అశోక మెహతా ఈ సమస్యపై వెల్లడించిన అభిప్రాయాలు ప్రజాస్వామ్య వాదులందరిలో నెగటు పుట్టించక మానవు.

ఈ ఉద్యమం భారత దేశ ఐక్యతకు ప్రమాదకరమనిఆయన అభిప్రాయం.

భారతదేశంలో ఒక్కొక్క భాష మాట్లాడే ప్రజల్ని వేర్వేరు ప్రాంతాలలో విడగొట్టి ప్రజలఆర్థిక-రాజకీయ-సాంస్కృతిక ఐక్యతను విచ్ఛిన్నం చేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనీని కాంగ్రెసు సహితం వ్యతిరేకించినవిషయం అశోక మెహతాకు తెలియదా? వివిధ జాతులమధ్య ఐక్యతను పెంపొందించడం ద్వారానే భారతదేశ ఐక్యత బలపడుతుందని దేశంలో అన్ని ప్రజాస్వామ్యపక్షాలవారూఅభిప్రాయపడుతూంటే, వాస్తవాన్ని తలక్రిందులు చేయడానికి అశోక మెహతా చేసే ప్రయత్నం రోత పుట్టించక మానదు.

దక్షిణ భారత దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం రోజు రోజుకూ అభివృద్ధి కావడం ఈయనకు కంటకంగా ఉంది. ముఖ్యంగా ఆంధ్ర ప్రజలు సాధించిన విజయం ఈయనకు ఆశాభంగం కలిగించినట్లుంది. దక్షిణ భారతదేశాన్ని ఒకే "జోన్"గా ఉంచాలనీ, ఆ జోన్ అంతా ఒకేగవర్నరుక్రింద, ఒకే హైకోర్టుక్రింద, ఒకే పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్రింద ఉంచాలనీ శ్రీమెహతా చేస్తూన్న సూచన ఎవరి ఆమోదాన్నీ - ఆంధ్ర ప్రజాసోషలిస్టుల ఆమోదాన్ని కూడా పొందదనటంలో సందేహము లేదు. పేరుకు మాత్రం ఆంధ్రదేశాన్ని ప్రత్యేకరాష్ట్రంగా చేసి, దాని భవిష్యత్తును మద్రాసు రాష్ట్రం నిర్ణయించాలనేదే ఆయన ఉద్దేశంగా కనబడుతోంది.

"ప్రాంతీయ స్వపరిపాలన" పేరుతో వివిధభాషలు మాట్లాడే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ లేకుండా చేయడమే ఆయన అభిలాష అని స్పష్టమవుతోంది.

ఈ విపరీత ధోరణి వెనుక సంయుక్తమంత్రివర్గాల నిర్మాణం కొరకు కాంగ్రెసు - ప్రజా సోషలిస్టునాయకులు జరిపే మంతనాలున్నాయనేది స్పష్టం. భారత ప్రజల్లో అప్రతిష్ట పాలైన కాంగ్రెసు-ప్రజా సోషలిస్టునాయకులు దక్షిణదేశంలో ఉన్నట్టుగా లేచిన ప్రజావిజృంభణను ఎంత గాబరా పడుతున్నారో అశోకమెహతా ప్రకటన తేటతెల్లం చేస్తుంది.

ఇండియా ప్రభుత్వపు వ్యతిరేకతను సమంతం ప్రతిఘటించి, తమ శాంత రాష్ట్రాలను నిర్మించుకోడానికి వీరోచితంగా పోరాడే దక్షిణాది ప్రజల మహా తీయ వాంఛను అడ్డుకోవడం సాధ్యం కానదని అశోక మెహతా గ్రహించ వలసియుంది.

మరణశుంకాలబిల్లు

మాజీ సంస్థానాధీశులను మినహాయిస్తారా అని ప్రజాసభలో ప్రశ్న

న్యూఢిల్లీ, మే 4

మరణ శుంకాలనుంచి మినహాయించవలసిందిగా కోరుతూమాజీ సంస్థానాధిపతులు అనేక మంది కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపనలు పంపుకుంటున్నారని, దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ నేడు ప్రజా ప్రతినిధుల సభలో వెల్లడించారు.

సౌరాష్ట్ర రాకుమారులు మరణ శుంకాలనుంచి మినహాయింపును కోరారా అని శ్రీ యమ్. యల్. ద్వివేది ప్రశ్నించగా, ఉపమంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. ఈ విషయం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో వుందని, జవాబు పంపబడలేదని చెప్పారు. మాజీ సంస్థానాధిపతుల ఆస్తి హక్కులను గురించి, వారితో ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికలపైవ్యాఖ్యానాలను గురించి ప్రస్తుతం తాను ఎట్టి అభిప్రాయం వెల్లడించలేనన్నారు.

ప్రశ్న : సంస్థానాధిపతులను, ఇతర హోదాగల వ్యక్తులను మరణ శుంకాల బిల్లునుంచి మినహాయించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ?

జవాబు : అలాంటి ఉద్దేశ్యంలేదనే చెప్పవచ్చు.

"శతాబ్ది" టిక్కెట్ల జారీ వివరాలు

స్టేట్స్‌కౌన్సిల్‌లో ప్రకటన

న్యూఢిల్లీ, మే 4

ఏప్రిల్ 1-16ల మధ్య అన్ని రైల్వే స్టేషన్లలో 1, 11, 83వ "శతాబ్ది" టిక్కెట్లు జారీ చేయబడ్డాయని, నేడు స్టేట్ కౌన్సిల్‌లో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ తెలియజేశారు. వివిధ రైల్వేస్టేషన్లలో ఎన్నెన్ని టికెట్లు ఇచ్చారో కూడ ఉపమంత్రి వివరాలు వెల్లడించారు.

ఈటిక్కెట్ల జారీ మూలంగా 3 వ తరగతి ప్రయాణీకులలో కొంత రద్దీ ఏర్పడినమాట మాట వాస్తవమే నని ఆయన అంగీకరించారు. స్పెషల్ ట్రైన్లు వేయడం సాధ్యం గాకపోయినా, రద్దీ తగ్గించడానికి రైళ్ళకు అదనంగా పెట్టెలు తగిలించబడుతున్నాయన్నారు.

సామ్రాజ్యవాద బలాలు ఆసియాసంతివైదొలగాలి

ప్రథమ గుజరాత్ శాంతిమహాసభ తీర్మానం

అహ్మదాబాద్, మే 3

మలయా, వీట్నాం, ట్యునీషియాలలో సామ్రాజ్యవాదులు సాగిస్తూన్న యుద్ధాలను ఆసి, ఆఫ్రికా, ఆసియా, ఆఫ్రికా భూభాగాలనుంచి సామ్రాజ్య సైన్యాలను తక్షణమే ఉపసంహరించాలని నేడు ప్రథమ గుజరాత్ శాంతిమహాసభ వారు తీర్మానించారు.

ప్రముఖ గుజరాత్ గాంధీవాది శ్రీ రవిశంకర మహారాజ్ అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న శాంతి మహాసభ నేడు సమాప్తమైంది. ఈ మహాసభ వారొక తీర్మానం చేస్తూ "ఆసియా, ఆఫ్రికా, దక్షిణఅమెరికా ప్రజల స్వాతంత్ర్యోద్యమాలను అణచడానికి బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నా"రని పేర్కొన్నారు.

ప్రపంచ శాంతి కాపాడబడాలంటే సామ్రాజ్యవాదులు నానారూపాలలో సాగిస్తూన్న పెత్తనం అంతమవాలనీ, ఉత్తర అట్లాంటిక్ కూటమి, మధ్య ప్రాచ్య సైనికసంధిలాంటి సైనికకూటాలకు స్వస్తి చెప్పాలని ఆ తీర్మానంలో కోరారు.

అగ్రరాజ్యాలయిదూ శాంతి సంధి చేసుకొనేనిమిత్తం వారిని భారత ప్రభుత్వం ఢిల్లీకి ఆహ్వానించాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు. కొరియాలో శాంతి స్థాపనకు భారత ప్రభుత్వం కావించినకృషికి ధన్యవాదాలర్పించారు.

కిచ్లూ ప్రసంగం

భారత శాంతి సంఘాధ్యక్షుడు కిచ్లూ ఈ మహాసభలో మాట్లాడుతూ భారత శాంతి ఉద్యమం ఏ పార్టీకి చెందని స్వతంత్ర ఉద్యమం అని ఉద్ఘాటించారు.

"సంస్కృతి" పత్రికా సంపాదకుడు, పెకింగ్ శాంతి మహాసభకు వెళ్ళిన భారత ప్రతినిధి వర్గంలో ఒకరూ అయిన శ్రీ ఉమా శంకర జోషి ఒక శంకను లేవనెత్తారు. భారత శాంతి సంఘం రష్యా, చైనాల విధానాలను కూడా ఎందుకు విమర్శించకూడదు అని ఆయన అడిగారు. ఈ శంకకు శ్రీ కిచ్లూ సమాధానం యిస్తూ భారతశాంతి సంఘం స్వేచ్ఛగా ఏ విదేశీ ప్రభుత్వాన్నైనా విమర్శించవచ్చునన్నారు.

భారత శాంతి సంఘంవారు అమెరికా వైదేశిక నీతిని విమర్శించినట్లుగానే సోవియట్ వైదేశిక నీతినికూడా లోగడ విమర్శించారు అని డాక్టరు కిచ్లూ తెలియబరిచారు.

ఇంతకీ భారత శాంతి ఉద్యమ లక్ష్యం ఒకరిని విమర్శించడం కాదని అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గడాని కనువైన ఉపాయాలను సూచించడమే దాని ప్రధాన లక్ష్యమని శ్రీ కిచ్లూ వివరించారు.

రాయలసీమలో వజ్రసంపద

ప్రజాసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 4

దామోదరలోయ ప్రాంతంలో బంగారపు రేణువులు కానవస్తున్నాయని, కాంబే ప్రాంతంలో నూనె, రాయలసీమలో వజ్రాలు దొరికే అవకాశం వుందని సహజసంపదల శాఖ ఉపమంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు ప్రజాసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా ప్రకటన చేశారు.

కాంబే ప్రాంతంలో సుమారు 500 చోట్ల భూగర్భ శాస్త్రజ్ఞులు పరిశోధనలు జరిపారని, వీరి పరిశోధన ఫలితాలింకా తెలియరాలేదని ఆయన అన్నారు. కాగా ప్రాథమిక పరిశోధలనుబట్టి ఇక్కడ నూనె గనులుండవచ్చునని తోస్తోందన్నారు.

దామోదరలోయ ప్రాంతంలో సుమారు 200 మైళ్ళ పర్యంతంభూమిలో బంగారు రేణువులు కానవస్తూన్నట్లు భారత ఖనిజ శాఖాధ్యక్షుడు తెలియపరిచినట్లు మంత్రి ప్రకటించారు. అయితే యీ బంగారాన్ని తీయడంలో లాభనష్టాలను గురించి యింకా పరీక్షించేసుకోలేదన్నారు.

అసలు దామోదరలోయ ప్రాజెక్టే ఒక పెద్ద బంగారుగని అని ఆయన నివేదించాడా అని అడగ్గా అంతా కొట్టివేశారు. యీ ప్రాజెక్టు డబ్బును అధికారులు రెండు చేతులా దోచుకొంటున్నారని మొన్ననే పార్లమెంటులో చర్చకూడా వచ్చింది. సభ్యులకు ఆ చర్చ జ్ఞాపకంవచ్చి విరగబడినవ్వారు.

భూగర్భ పరిశోధనశాఖవారి పాత రికార్డులనుబట్టి అనంతపురం, బళ్ళారి, కడప, కర్నూలు జిల్లాలలో వజ్రాలు దొరుకుతున్నట్లు తెలుస్తున్నదని కాగా ఆ విషయమై ఇప్పుడు పరిశోధనలు జరగాలని, ఈ పరిశోధనలను ఆప్రాంతీయ ప్రభుత్వమే సాగించవలసి వుంటుందనికూడా మంత్రి వివరించారు.

ఇండియానుంచి బ్రిటన్ తీసుకు వెళ్లిన ఆభరణాలు

తిరిగి తీసుకువచ్చే విషయమై ఒడంబడిక రద్దరలేదట

న్యూఢిల్లీ, మే 4

బ్రిటిష్ పరిపాలన కాలంలో ఇండియానుంచి తరలించబడిన ఆభరణాలు, కళాఖండాలు, చారిత్రక పురావస్తువులలో సాధ్యమైనంతవరకు తిరిగి తెప్పించడానికి ఇండియా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడు ప్రజాసభలో ప్రశ్నోత్తర కాలంలో తెలియజేశారు.

ఇలా తరలించబడిన వాటిలో చారిత్రక ప్రసిద్ధమైన కోహినూర్ వజ్రం కూడా వున్నదన్నారు.

ఈ ఆభరణాలు తిరిగి తెచ్చుకునే విషయంలో ఇండియా ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంతో ఏదైనా సమాధానానికి వచ్చిందా అని ప్రశ్నించగా, "లేదు" అని మంత్రి జవాబు చెబుతూ, అయితే ఈ విషయం పరిశీలనలో వుందన్నారు.

హరీంద్రదత్తా మజుందార్ : బ్రిటిష్ ప్రభుత్వం ఈ ఆభరణాలు తిరిగి ఇచ్చివేయడానికి నిరాకరిస్తే, ఈ సమస్యను విక్టోరియా జుబిలీ సమితికి నివేదిస్తారా ?

మాలవ్యా : ఈ విషయమై ఇంకా ప్రభుత్వం యోచించటంలేదు.

అరెస్టులు నిర్బంధాలతో ట్యునీస్ మున్సిపల్ ఎన్నికలు

ట్యునీస్, మే 3

ట్యునీస్ మునిసిపల్ ఎన్నికలు ఫ్రెంచి పాలకుల కఠోర నిర్బంధాల మధ్యన ప్రారంభమయ్యాయి. ఫ్రెంచి ప్రభుత్వం నిర్బంధాలతోను, నిషేధాలతోను ఈ ఎన్నికలు జరుపుతూంది కాబట్టి, ఈ మునిసిపల్ ఎన్నికలను బహిష్కరించాలని ట్యునీస్ జాతీయ నాయకులు నిన్న ప్రజలకొక విజ్ఞప్తి చేశారు. ట్యునీస్ మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు, మితవాద రాజకీయవేత్త అయిన చాన్లి కస్తాలిని నిన్న ఎవరో హత్యచేసిన మీదట ఈ నాయకులు జనరల్ సమ్మెకు కూడా పిలుపిచ్చారు.

ఈవేళ ఉదయాన్నే ఫ్రెంచి పోలీసులు ఇరవైమంది ప్రముఖులను అరెస్టు చేశారు. ప్రముఖ పత్రికాధిపతులూ, ట్రేడ్‌యూనియన్, కమ్యూనిస్టు, నియోదస్తూర్ పార్టీ నాయకులు ఈ అరెస్టయినవారిలో ఉన్నారు. వీరి నందరినీ దక్షిణ ట్యునీషియాలో ఎక్కడికో మారుమూల ప్రాంతానికి పంపేశారు.

నిన్న కస్తాలి హత్య అనంతరం, హింసా చర్యలు కూడదనీ, ప్రశాంతంగా ఉండాలనీ, ఎన్నికల బహిష్కరణను మానుకోవాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేయవలసిందిగా ఫ్రెంచి అధికారులు ట్యునీషియా బే మీద ఒత్తిడి తెచ్చారు.

ఈ విజ్ఞాపన చేయడానికి బే నిన్న నిరాకరించాడు. కాని, ఈవేళ చేశాడు. అయితే ఎన్నికల బహిష్కరణను మానుకోవాలన్న అంశం మాత్రం తన విజ్ఞప్తిలో చేర్చ నిరాకరించాడు. ఈ విజ్ఞప్తిని ఫ్రెంచివారు రేడియోద్వారా అయిదేసి నిమిషాల కొకసారి ప్రసారించారు.

ట్యునీస్‌లోని అరబ్బు అంగళ్లన్నీ, ఈవేళ పూర్తిగా మూసివేయబడ్డాయి.

విశాఖనౌకా కార్మికులను పనిలోనికి తీసుకోవాలి

మే దినోత్సవ ప్రదర్శనలలో ఆంధ్ర కార్మికుల డిమాండు

గుడివాడ, మే 3

విశాఖ నౌకా కేంద్రంలో తొలగించబడిన కార్మికులను బేషరతుగా పనిలోకి తీసుకోవాలని కోరుతూ, మే దినోత్సవ ప్రదర్శనల సందర్భంలో గుడివాడ, కాకినాడ మొదలగు పట్టణాల్లోని కార్మికులు తీర్మానాలు చేశారు.

గుడివాడ పట్టణ కార్మిక సంఘాల యాజమాన్యాన జరిగిన మే దినోత్సవ సభలకు స్థానిక కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ బేతనపల్లి నారాయణరావు గారధ్యక్షతవహించారు. జిల్లా కార్మిక నాయకులు శ్రీ వేములపల్లి ఆంజనేయులు, రాష్ట్రట్రేడ్ యూనియన్ నాయకులు, వర్కరు పత్రికా సంపాదకులు శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ గారు శ్రీ అల్లాడి వెంకటేశ్వర్రావు గారు మే దినోత్సవం గురించి మాట్లాడారు. విశాఖ నౌకా కార్మికుల తొలగింపు ప్రభుత్వ ధోరణిని ఖండించుతూ వెంటనే కార్మికులందరినీ బేషరతుగా పనిలోనికి తీసుకోవాలని కోరుతూ సభలో తీర్మానించారు. చౌకడిపోలు ద్వారా బియ్యం అందేటట్లు చూడాలనీ, విజయవాడే ఆంధ్రరాజధానిగ ఉండాలని తీర్మానించారు. విశాలాంధ్ర థియేటరు వారిచే ఎం. ఎల్. ఏ, 'మూడవ యుద్ధం' నాటికలు ప్రదర్శింపబడినవి.

కౌకినాడ

కాకినాడ కమ్యూనిస్టుపార్టీ, పట్టణ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన మే దినోత్సవ సభలకు శ్రీ ముత్తి ఆంజనేయులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ డాక్టర్ ఎమ్. కె. విశ్వనాథ్, పి. యస్. శర్మ, కల్యాణ లక్ష్మణరావు, జొన్నాడ అప్పారావుగార్లు మే దినోత్సవ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. విశాఖపట్నం హార్బరు కార్మికులను నిర్నిబంధంగా పనుల్లోకి తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. సామర్లకోట ప్యారీకంపెనీలో తొలగించిన కార్మికులను తిరిగి తీసుకోవాలని, చౌకడిపోలు స్థాపించాలని కూడా కోరారు.

పెద్దాపురం

పెద్దాపురంలో జరిగిన మేదినోత్సవ సభకు అన్నివర్గాల ప్రజలు వచ్చారు. సభకు శ్రీ పాట్నూరి గురుమూర్తిగారు అధ్యక్షత వహించారు. శ్రీ బొమ్మన చంద్రరావు, ముప్పన వీర్రాజుగార్లు మే దినోత్సవ ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు.

తెనాలి

తెనాలిలో మే దినోత్సవం జయప్రదంగా జరిగింది. సుత్తి కొడవలి జెండాలు తోరణాలతోను, పోస్టర్లతోను పురవీధులు అలంకరించబడ్డాయి. సాయంత్రం ఊరేగింపుబయలుదేరి అమరజీవి పొట్టిశ్రీరాములు అమ్మయ్యను కాల్చిన పవిత్రస్థలానికి వెళ్ళి ఎర్రజండా ప్రతిష్టించి, రణరంగ చౌకు చేరింది. అనంతరం జరిగినసభకు శ్రీ రావిచిన అమ్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ పొట్లిముంత శివరామకృష్ణగారు మాట్లాడారు.

స్థానిక సోషలిస్టులు వేరే సభజరిపారు.

వినుకొండ

వినుకొండలో జరిగిన మేదినోత్సవ సభలలో శాసనసభ్యులు శ్రీ పులుపుల శివయ్యగారు ఎర్రజండా క్రింద ప్రపంచ పీడిత ప్రజలు ఏవిధంగా పురోగమించిందీ వివరించారు. కమ్యూనిస్టు వ్యతిరేక తత్వం కల్గినవారందరూ ఒక్కొక్కరుగా కాలగర్భంలో కలిసిపోయారని, నేడు ఆంధ్రలో లోక్ పార్టీ, సోషలిస్టు ప్రజాపార్టీ, ఆర్. యస్. యస్., కాంగ్రెసు మొదలైనవన్నీ ఈ జాబితాలో బండిమీదనే క్రింకికి దిగజారుతున్నారని వివరించారు.

నర్సాపురం

నర్సాపురంలో మే దినోత్సవం ప్రభాత భేరితో ప్రారంభమైంది. చుట్టుపట్ల గ్రామవ్యవసాయ కూలీలు పట్టణంలోని బస్, హోటలు కార్మికులు, బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు చేనేత పారిశ్రామికుల పేటలో సభ జరిగింది. శ్రీ కృష్ణమ్మ, ఆళపు గంగరాజు, పరకాల రమణరావు, నోరి నారాయణమూర్తి, శ్రీ పడాల శ్యామసుందరరావు ఎమ్. ఎల్. సి. ప్రభృతులు కార్మికుల సమస్యలపైన, మే దినోత్సవం పైనా మాట్లాడారు. గంగరాజు దళంవారి బుర్రకథతో సభ ముగిసింది.

మేడే నిర్వహణలో కార్మికుల ఐక్యత

చెల్లింపల్లి, మే 2

నిరుడులాగనే ఈ ఏడాదికూడా బొగ్గుగని కార్మికులు, రైల్వేకార్మికులు, కెమికల్ ఫ్యాక్టరీ కార్మికులు కలిసి చెల్లింపల్లిలో మేదినోత్సవాలను జరుపుకొన్నారు. వివిధ కార్మికసంఘాలు ఈ ఉత్సవాల నిర్వహణకై సమిష్టి మేడే దినోత్సవ నిర్వాహక సంఘాన్ని వేసుకొన్నాయి.

గాంధీచౌకునుంచి 'కార్మిక ఐక్యత వర్ధిల్లాలి', 'ప్రపంచశాంతి వర్ధిల్లాలి' అనే నినాదాలతో పెద్ద ఊరేగింపు బయలుదేరింది. సాయంకాలం శ్రీ ఎం. సర్వయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. వేదికపై అన్ని యూనియనుల ప్రతినిధులు అధివసించారు. అధ్యక్షులు మే దినోత్సవ నిర్వహణకై ఎన్నుకోబడిన సమిష్టి సంఘాన్ని గురించి చెప్పాక, శ్రీ శాస్త్రి చెల్లంపల్లి కార్మికసంఘాలు చూపిన విశ్వాసాను ఆశీర్వదించారు. చెల్లంపల్లి గనులలో బ్రిటిష్ యజమానులు బోనసులు, రేషనులు, ఇతర సౌకర్యాల విషయమై దాడులు ప్రారంభిస్తూన్న ఈ సమయంలో కార్మికులందరూ ఇంకా సన్నిహితం కావాలని హెచ్చరించారు.

శ్రీ కె. రామచంద్రయ్య, అమ్మయ్యగార్లు కూడా ఉపన్యసించారు. ఆఖరున రామగుండం విద్యుత్ కార్మికులను అరెస్టుచేయడం, లాఠీచార్జీ చేయడాన్ని నిరసిస్తూ అధ్యక్షులు ప్రతిపాదించిన తీర్మానం సభలో ఆమోదింపబడింది.

2 వేలమంది హట్టి బంగారు గని కార్మికుల మేదినోత్సవ ప్రదర్శన

హట్టి, మే 2

2 వేలమంది హట్టి (హైద్రాబాదు) బంగారు గని కార్మికులు మేదినోత్సవ సందర్భంలో ప్రదర్శన జరిపారు. ట్రేడ్ యూనియను నాయకులు శ్రీ అమరనాథ్‌గారు ఎర్రజెండా ప్రతిష్టించారు. మేదినోత్సవానికి సెలవు యిచ్చుటకు యజమానులు నిరాకరించారు. కాని కార్మికులు జరిపిన ఐక్య ప్రదర్శనవలన చివరకు సెలవు యిచ్చారు.

1953 మే 6 బుధవారం
విజయ సంవత్సర
వైశాఖ బహుళ
అష్టమి రా. 2-22
శ్రవణం సా. 5-12

తెలంగాణ

రహస్య నాయకుల ఆగమనం - అరెస్టు

హుజూర్‌నగర్, మే 1

నిన్న సాయంత్రం హుజూర్ నగరు తాలూకా చిల్కూరు గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ పక్షాన బహిరంగసభ జరిగింది. సుమారు 500 మంది ప్రజలు పాల్గొన్నారు. దాదాపు 200 మందితో పూరేగింపు జరిగింది. 'బెట్టెచాకిరి నశించాలి' మొదలైన నినాదాలతో ప్రజలు పాల్గొన్నారు.

సభకు శ్రీ బడేసాహెబ్ అధ్యక్షులు. శ్రీ దొడ్డ నారాయణఉపన్యసకులు. తరువాత రహస్య నాయకులు రాఘవయ్యగారు (తమ్మర), చిట్టాల పిచ్చిరెడ్డిగారు (హుజూర్‌నగరు) రాంరెడ్డిగారు (నాడేపల్లి) తమ 7 సంవత్సరాల రహస్యజీవితంనుంచిప్రప్రథమంగా బయటకువచ్చి సభలో పాల్గొన్నారు. ప్రజల హర్షధ్వానాలతో సభముగిసింది.

సభానంతరం అంతకుముందే కాచుకొని కూర్చొనిన కోదాడు పోలీసులు వెంటనే వారిని అరెస్టు చేశారు. ప్రజలు వ్యానుకు అడ్డంగా నిలబడితే నాయకులను విడుదలచేయాలని పోలీసులను కదలనివ్వలేదు. చివరకు ఎంతో కష్టంమీద పోలీసులు నాయకులనుకోదాడు స్టేషన్‌కు తీసుకవెళ్ళారు.

ప్రపంచ మహిళాసభకు శ్రీమతి అరుట్ల కమలాదేవి

మే రెండవవారంలో ప్రయాణం

హైద్రాబాద్, మే 3

మే నెలాఖరున జరగనున్న అంతర్జాతీయ మహిళా మహాసభకు తెలంగాణానుంచి శ్రీమతి అరుట్ల కమలాదేవి ఎం. ఎల్. ఏ. వెడతారని తెలుస్తూంది.

శ్రీమతి కమలాదేవి హైద్రాబాద్ శాసనసభలో స్థానిక సభ్యురాలు. మీరు మే 15 న ఢిల్లీనుంచి బయలు దేరుతారని తెలుస్తూంది. (ఎ. ఎన్. ఎస్.)

పోలీసు దౌర్జన్యాలకు జర్నలిస్టుల ఖండన

మిలాప్ సంపాదకునిపై కేసులు ఎత్తివేయాలని డిమాండు

హైద్రాబాద్, మే 3

మిలాప్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ శ్రీ యువ్వీర్‌ను ఏప్రిల్ 30 న పోలీసులు లాఠీఛార్జిచేసి, అరెస్టుచేయడానికి అసమ్మతి తెలుపుతూ నేడు అఖిల హైద్రాబాద్ జర్నలిస్టుల సంఘ కార్యవర్గం తీర్మానాలు చేసింది.

శ్రీ యువ్వీర్ సర్సిఖాన్ ఉద్యోగుల ఆందోళనను, ప్రదర్శనాలనురిపోర్టు చేయడానికై వెళ్ళినప్పుడు పోలీసు అధికారులు ఆయనను కొట్టి అరెస్టు చేశారు. ఆయనపై వెంటనే కేసులను ఎత్తివేసుకోవాలనీ, పురుసు తనంగా ప్రవర్తించిన పోలీసు అధికారుల యెడ చర్య తీసుకోవాలని కార్యవర్గంవారు డిమాండు చేశారు. (ఎ. ఎన్. ఎస్.)

ప్రభుత్వ సలహాలనే పాటించని యజమానుల

రామగుండం కార్మికులపై లాఠీఛార్జికి కారణాలను విచారించాలి

కరీంనగర్, మే 2

ఏప్రిల్ 26 వ తేదీన రామగుండం కెమికల్ పవర్ స్టేషన్ కార్మికులపై పోలీసు అధికారులు ఏల లాఠీఛార్జీ చేయవలసి వచ్చిందో ప్రభుత్వంవిచారణ చేయాలని డిమాండుచేస్తూ జి. సి. పాండ. వెంకటరామారావు (ఫ్రంట్) ఎం. ఎల్. ఎ. నేడొక ప్రకటన చేశారు.

మేడే నాడు సెలవుకోరుతూ, ఆ దినాన సెలవు కోరకై కార్మికులు ఏప్రిల్ 26 సెలవుదినాన పనిచేస్తామని వచ్చారు. వారిపై మేనేజ్‌మెంటు పోలీసులచే లాఠీఛార్జి చేయించింది. మేడేనాడు సెలవిచ్చి, ఆరోజుపనిని మరొక సెలవురోజున చేయించాలని హైద్రాబాద్ ప్రభుత్వం పారిశ్రామిక యజమానులకిచ్చిన సలహాను మేనేజ్మెంటు ఉల్లంఘించారు. వారికి పోలీసులు తోడయ్యారు.

పోడుగంటి

కరీంనగరు తాలూకా పోడుగంటి గ్రామంలో ఏప్రిల్ 26 వ తేదీన రైతు సంఘం ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభలో 500 మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు.

పోలీసు దమనకాండ

ఆదిలాబాదు కార్మికులపై లాఠీఛార్జి

ఆదిలాబాదు, మే 3

ఆదిలాబాదు పట్టణ కార్మికులు తమ సమస్యలపై ఆందోళన జరిపారు. ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఆందోళనకారులు పోలీసులపై రాళ్ళు విసిరారు. పోలీసులు కాల్పులు జరిపారు. ఇద్దరు గాయపడ్డారు. పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా వుంది.

విచారణ లేకుండానే జరిమానాలు

మహాశయా !

విజయవాడ, కంచికచర్ల, కొండపల్లి ఫీర్కా ప్రజలపై పారెస్టుగార్డులు, ఆఫీసర్లు చేయు అన్యాయాలకు అంతు లేకుండా ఉంది. దారినిపోవుచున్న తంగేడు చక్కబండ్లను, పర్మిట్లు ఉన్నప్పటికి పట్టుకొని లంచాలు తీసుకుంటున్నారు. కట్టుగుడిసాలెంలో కూలీలు కట్టుకున్న యింట్లపై వెనాట్లీలు విధించారు. కొన్ని వేలమంది మీద కేసులు వెడుతున్నారు. పైగా నేరంచేశాడనేది విచారించకుండా జరిమానాలు విధించుతున్నారు. నిర్దోషియని బుజువు చేసుకొనుటకు ఏ విధంగాను అవకాశాలు లేవు. ప్రభుత్వం ఈ ఘోర అన్యాయ పద్ధతులను అరికడుతుందా ?

ఇట్లు
వరికూటి కోటయ్య
కొండపల్లి, మే 1

పెరవలి పాలెం

మే నెల 16 నుండి 19వరకు జరుగు గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కన్వెన్షన్ జరుపుటకు ఆహ్వాన సంఘం మే 3 వ తేదీన ఇక్కడ ఏర్పడింది. సమావేశానికి 100 మంది వచ్చారు. సభ ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.

మరణశుంకాలబిల్లు

మాజీ సంస్థానాధీశులను మినహాయిస్తారా అని ప్రజాసభలో ప్రశ్న

న్యూఢిల్లీ, మే 4

మరణ శుంకాలనుంచి మినహాయించవలసిందిగా కోరుతూమాజీ సంస్థానాధిపతులు అనేక మంది కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞాపనలు పంపుకుంటున్నారని, దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ నేడు ప్రజా ప్రతినిధుల సభలో వెల్లడించారు.

సౌరాష్ట్ర రాకుమారులు మరణ శుంకాలనుంచి మినహాయింపును కోరారా అని శ్రీ యమ్. యల్. ద్వివేది ప్రశ్నించగా, ఉపమంత్రి పైవిధంగా సమాధానమిచ్చారు. ఈ విషయం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో వుందని, జవాబు పంపబడలేదని చెప్పారు. మాజీ సంస్థానాధిపతుల ఆస్తి హక్కులను గురించి, వారితో ప్రభుత్వం చేసుకున్న ఒడంబడికలపైవ్యాఖ్యానాలను గురించి ప్రస్తుతం తాను ఎట్టి అభిప్రాయం వెల్లడించలేనన్నారు.

ప్రశ్న : సంస్థానాధిపతులను, ఇతర హోదాగల వ్యక్తులను మరణ శుంకాల బిల్లునుంచి మినహాయించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ?

జవాబు : అలాంటి ఉద్దేశ్యంలేదనే చెప్పవచ్చు.

"శతాబ్ది" టిక్కెట్ల జారీ వివరాలు

స్టేట్స్‌కౌన్సిల్‌లో ప్రకటన

న్యూఢిల్లీ, మే 4

ఏప్రిల్ 1-16ల మధ్య అన్ని రైల్వే స్టేషన్లలో 1, 11, 83వ "శతాబ్ది" టిక్కెట్లు జారీ చేయబడ్డాయని, నేడు స్టేట్ కౌన్సిల్‌లో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ తెలియజేశారు. వివిధ రైల్వేస్టేషన్లలో ఎన్నెన్ని టికెట్లు ఇచ్చారో కూడ ఉపమంత్రి వివరాలు వెల్లడించారు.

ఈటిక్కెట్ల జారీ మూలంగా 3 వ తరగతి ప్రయాణీకులలో కొంత రద్దీ ఏర్పడినమాట మాట వాస్తవమే నని ఆయన అంగీకరించారు. స్పెషల్ ట్రైన్లు వేయడం సాధ్యం గాకపోయినా, రద్దీ తగ్గించడానికి రైళ్ళకు అదనంగా పెట్టెలు తగిలించబడుతున్నాయన్నారు.

విశాఖపట్నంలో ఆంధ్రరాజధాని

శ్రీ బాగ్ ఒడంబడికకు విరుద్ధమని వివరణ

విజయవాడ, మే 5

ఆంధ్రరాష్ట్ర రాజధానిని విశాఖపట్నంలో యేర్పరచాలని కొందరు నాయకులు చేసే ప్రయత్నం శ్రీ బాగ్ ఒడంబడికకు విరుద్ధమని, విజయవాడ న్యాయవాది శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రిగారు తెలియజేస్తున్నారు.

శ్రీ శాస్త్రిగారు తమ ప్రకటనలో యిలా వ్రాస్తున్నారు:

నూతన ఆంధ్రరాష్ట్ర, తాత్కాలిక రాజధానిని, హైకోర్టును

వ్యవసాయకూలీల కనీస వేతనం : సెలవు దినాలు

ద్వితీయ రాష్ట్రమహాసభ సూచన

రేపల్లె, మే 4

వ్యవసాయ కూలీలకు కనీస వేతనం, సెలవుదినాలు వుండాలని కోరుతూ గత రెండు రోజులుగా యిచ్చట జరుగుతున్న ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ మహాసభ నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ తీర్మానాన్నీ, మహాసభ ఆమోదించిన మరికొన్ని తీర్మానాలను యీ దిగువ యిస్తున్నాం.

వ్యవసాయ కూలీలు తమకు న్యాయమైన కూలికావాలనీ, అందుకుతమ వేతనాలను నిర్ణయిస్తూ ఒక కనీస వేతన చట్టాన్ని తేవాలని చిరకాలంగా ఆందోళన చేస్తున్నారు.

1950 లో ఇండియా ప్రభుత్వం ఒక కనీసవేతనాల చట్టం ప్యాసుచేసి రాష్ట్ర ప్రభుత్వాల్ని వారి పరిస్థితుల కనుగుణ్యంగా ధరలు నిర్ణయించమని కోరింది.

మద్రాసు ప్రభుత్వం వివిధ పనులకు ఈ క్రిందిరేట్లు నిర్ణయిస్తూ ఒక గజెట్ ప్రకటన చేసింది.

నాగలితో దుక్కి దున్నుట	1- 8-0
విత్తుట	0-12-0
ఊడ్చుట	0-12-0
కలుపులు	0-12-0

కోతలకు, కుప్ప నూర్పిళ్లకు రేట్లను నిర్ణయించలేదు. ఈ రేట్లు ఇప్పుడు యిస్తున్న రేట్లకంటె చాలా తక్కువగా యున్నవి. ఇవిభూస్వాములకు ఉపయోగకరంగాను, కూలీలకు నష్టదాయకంగానూ యున్నవి.

మన రాష్ట్రమంతటా వ్యవసాయం ఒకేవిధముగాలేదు. రాయలసీమ, మెట్టప్రాంతాలలో ఒక రకంగాను, డెల్టాగ్రామాలలో ఒక రకంగాను యున్నవి. అందుకని రాష్ట్రమంతటా ఒకరేటు నిర్ణయించరాదు.

కూలీను వ్యవసాయక పరిస్థితులను, కూలీలయొక్క జీవిత స్థాయిని దృష్టిలో పెట్టుకొని కూలీరేటును నిర్ణయించాలి.

జీతాలబోర్డులు

ఈ వేతనాలను నిర్ణయించుటకు తాలూకాల వారిగ జీతాలబోర్డులను యేర్పాటుచేయాలి. ఈ బోర్డులలో వ్యవసాయకూలీ ప్రతినిధులిద్దరు, రైతుల, భూస్వాముల ప్రతినిధు లిద్దరు, ప్రభుత్వ ప్రతినిధి వొకరు వుండాలి.

తాలూకాలో వున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ బోర్డులు ప్రాంతాలవారిగా, కాలము బట్టి (దోడ్పులు, కలుపులు, కుప్పనూర్పిళ్లు) కూలిని నిర్ణయించాలి. అప్పుడే న్యాయమైన కూలిని నిర్ణయించగలరు.

రేటు ఏవిధంగా నిర్ణయించాలి?

1. రేటు నిర్ణయించునప్పుడు ముఖ్యముగ వ్యవసాయకూలీల జీవిత పరిస్థితులను, వ్యవసాయ ఆదాయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. వ్యవసాయ కూలీల జీవితపరిస్థితికి-అంటే, భార్యాభర్తలు పనిచేస్తే వారికివచ్చే జీతము, వారి కుటుంబానికి, అనగా తాముగాక యిద్దరు బిడ్డలు, ఒక ముదుసలి గల కుటుంబానికి-కావలసిన కనీస అవసరాలకు సరిపోవునదిగా వుండాలి.

పాలేళ్ళకు

ఈ రకముగ రోజు వేతనం నిర్ణయించి, దానిని 360 రెట్లుగా జీతానికి సంవత్సర జీతం నిర్ణయించాలి.

అన్ని కాలములలోనూ, ఏపనికైనా యిది కనీస కూలిగా వుండాలి. కాని పంటల స్వభావాన్ని బట్టి, పని భారాన్ని బట్టి, వివిధ కాలములకు వివిధ పనులకు వేర్వేరు రేట్లను నిర్ణయించాలి.

కాని యీ కనీస వేతనము ప్రస్తుతమున్న కూలిరేట్లకు ఎట్టిపరిస్థితులలోను తగ్గి యుండరాదు.

పాలేళ్ళకు సంవత్సరమునకు జీతము మీద 30 రోజులు సెలవులు వుండవలెను.

పనిలో వుండగా పాలేళ్ళకు ప్రమాదము సంభవించినపుడు తన కుటుంబ పోషణకు భూస్వామిచే కొంత భరణం యిప్పించవలెను.

వ్యవసాయ కూలీలు భూమ్యంరూపంలో కోరితే భూమ్యంరూపంలో, డబ్బురూపంలో కోరితే డబ్బుగా కూలి యివ్వాలి.

పై విధముగ చట్టం లేవలసిందిగా ప్రభుత్వాన్ని యీ సభవారు కోరుచున్నారు.

జిల్లా సంఘాలు, తాలూకా సంఘాలు తమ ప్రాంతీయ వ్యవసాయక పరిస్థితులను, వ్యవసాయకూలీ జీవిత పరిస్థితులను, ఉద్యమ స్థాయిని ప్రస్తుతమున్న కూలి రేట్లను దృష్టిలోపుంచుకొని కూలీలకు, పాలేళ్లకు రేట్లను నిర్ణయించి, వాటికొరకు పోరాడవలసిందిగా కోరుతున్నాము.

దిన కూలీలు, పాలేర్లు చాలా ప్రాంతాలలో ఎక్కువ గంటలు పని చేస్తున్నారు. ఈ అధిక పనిని తగ్గించుటకు ప్రయత్నించాలి. సమానమైనపనికి స్త్రీ పురుషులకు సమానమైన వేతనమివ్వాలి.

కూలీ రైతు ఐక్యత నిర్మాణం

గ్రామసీమల్లో నూటికి 80 మందికి పైగా వ్యవసాయ కూలీలు - రైతులు వ్యవసాయంమీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వీరిమధ్య ఐక్యత సాధించి సమిష్టి పోరాటం సాగించినవాడే కూలీలు, రైతులుకోరే ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని సాధించుకోగలుతాము.

ప్రస్తుత దశలో ఈ రెండువర్గాలు-వ్యవసాయకూలీలు, రైతులు - ఉమ్మడి శత్రువులైన భూస్వామ్య వర్గాలకు, ప్రస్తుత ప్రభుత్వ యంత్రమునకు సామ్రాజ్యవాదుల విధానాలకు వ్యతిరేకంగా చేయిచేయి కలిపి పోరాడవలసి యుంది. భూమికొరకు, కాలుదాన్ల రక్షణకొరకు, పారహక్కుల కొరకు, ఆహారసమస్యా పరిష్కారం కొరకు, ప్రజాతంత్ర స్థాపనకొరకు యిద్దరుకలసి పోరాటం సాగించవలసిన అవసరమున్నది.

కూలీను రైతులను విభజించి దెబ్బతీయాలనే భూస్వాముల కుట్రను వ్యవసాయ కూలీలు భగ్నము చేయవలసిన అవసరమున్నది.

ఇరువురు కలసి యుంటేనే గ్రామ జీవితం సుఖప్రదముగాను, ఇరువురకు అనుకూలంగాను యుంటుందని వ్యవసాయ కూలీలు గుర్తించాలి.

కూలిరేటు, పాలేళ్ళ జీతాలు మొదలయిన సమస్యలమీద భూస్వాములకు వ్యతిరేకంగా కూలీలు, రైతులు యుగిమెంటులకు రావాలి.

కొందరు చీలికలు పెట్టడానికి ప్రయత్నించినప్పటికీ ప్రధాన శత్రువుతో ఇరువురు కలిసి పోరాడవలసియుందని కూలీలు ఎప్పుడూ మరువరానివిషయం. ఈ రెండువర్గాలు యొకరి కోర్కెలకు యొకరు అండగా నిలవబడాలని, గ్రామాల్లోని కూలీసంఘ కార్యకర్తలు యీ రెండువర్గాల మధ్య విస్తృతయుతమయిన ఐక్యతను నిర్మించవలసిందిగా ఈ మహాసభ కోరుతూంది.

విజ్ఞప్తి

కూలీ, రైతుల ఉమ్మడి సమస్యల మీదను, కూలీరేట్లు తదితర సమస్యల మీదను ఆయా సంఘాలు, గ్రామకూలీ సంఘం, గ్రామరైతుసంఘం, తాలూకా కూలీ, రైతు సంఘాలు, జిల్లా కూలీ రైతు సంఘాలు, రాష్ట్రకూలీ రైతు సంఘాలు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని సమిష్టిగా చర్చించి సమిష్టి కార్యక్రమాన్ని వేసుకొనుటకు పూర్తి కృషిచేయ వలసిందిగా కోరుతున్నాము.

ఆంధ్ర తెలంగాణా రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

గతనాల్గు సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలో వ్యవసాయకూలీల, రైతుల హక్కులకై నిరంతరం ముందుండి పోరాడుతున్న అనేకమంది రైతుకూలీ కార్యకర్తలు కేసుల్లో యిరికించబడి, నేటికీ శిక్షలు అనుభవిస్తున్న వారిని వెంటనే విడుదల చేయవలసిందిగాను, మిగతావారిపై కేసులు ఉపసంహరించవలసిందిగానూ యీ మహాసభ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతోంది.

తెలంగాణా సాయుధపోరాటాన్ని విరమించి 18 నెలలకు పైగా అయినప్పటికీ ప్రభుత్వం పదేపదే ప్రకటించే ప్రకటనల ప్రకారమే తెలంగాణాలో మామూలు పరిస్థితులు నీర్జపడి వున్న పక్షాన రాజకీయ ఖైదీలను బేషరతుగా ప్రభుత్వ కక్షచేసినప్పటికీ, హైదరాబాదు కాంగ్రెసు ప్రభుత్వం యిప్పటికీ అనేక వందలమందిని జైళ్లలో నిర్బంధాలు వేసి కోసం రక్తబలిదానం చేశారు. సోవియట్, చైనా తదితర దేశాలలో స్వర్గతుల్యమైన సమాజాలను సాధించారు. ఆవిధంగానే మనవీరుల త్యాగం వృథాకాదు. యువకులందరు ఇప్పుడేర్పడుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రజాతంత్ర రాష్ట్రంగా చేయుటకు కృషిచేయాలి. అప్పుడే వారి జీవితాలు వికసించుతాయి." అన్నారు.

అనంతరం శ్రీ సుందరయ్యగారుపంచవర్ష ప్రణాళిక ఆచరణలోనిప్రయోజనకరమైనదని, దానివలన ప్రజల జీవన పరిస్థితులలో వచ్చే వికాసం శూన్యమని అన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేదిపోయి కాంగ్రెసు ప్రభుత్వం జమీందార్ల, భూస్వాముల రక్షణకై ప్రజలపై నిర్బంధ విధానం సాగించిందనీ, ఒక్క దివితాలూకాలోనే 41 మంది ప్రజాసేవకులను కాల్చివేసిందనీ శ్రీ సుందరయ్యగారు సభికులకు గుర్తుచేసి, భారతదేశం పరిస్థితులతో నవచైనా పరిస్థితులను పోల్చివచూపారు.

ప్రజారాజ్యంలోనే వికాసం

నవచైనాలో భూ సంస్కరణలలో ప్రజలు ఎంతో ఐక్యతతో మహోత్సాహంతో పాడిపంటలు వృద్ధిచేసుకుంటున్నారని, రష్యాలో కూడా అదేవిధంగా సౌభాగ్యం, సుఖ సంపదలు పెంపొందించబడ్డాయనీ సుందరయ్యగారు పేర్కొన్నారు.

సభా ప్రారంభంలో దేహసౌష్టవ ప్రదర్శనచేసిన శ్రీ కామినేని ఈశ్వరరావుగారిని సుందరయ్యగారు ఉదహరిస్తూ, మన దేశంలో ఎముక పుష్టిగల యువకులు, అపార ప్రకృతి సంపద, కొల్లలుగా ఉన్నా బూడిదలో పోసిన పన్నీరువలె పరిస్థితి ఉందనీ, ప్రజారాజ్య స్థాపన జరిగినప్పుడే, సర్వతోముఖ వికాసం కల్గుతుందని అన్నారు. గ్రామాభ్యుదయానికు ధరల నీకాన్ని యుద్ధ కేంద్రంగా మార్చే యత్నాలను కూడా యువకులు అరికట్టాలి" అని సుందరయ్యగారు ఉద్బోధించారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. దామోదరం, ఆంధ్ర రాష్ట్రోద్యమంలో విద్యార్థుల పాత్రను వివరించారు.

శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారు మహాసభ తీర్మానాలు వివరించిన పిదప ఊరేగింపు ప్రజానాట్యమండలి "ఆర్తనాదాలు", "పైపై" తిరువూరు దళంవారు "వీర కుంకుమ" ప్రదర్శించారు.

మహాసభా విశేషాలు

1947 చినఓగిరాల మహాసభ తరువాత జరిగిన కృష్ణాజిల్లా యువజన వైజ్ఞానిక మహాసభలు యువకుల శక్తి అజేయమని ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎదుర్కొని యువకులు ముందుకు సాగిపోతారని చాటే విధంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి 150 మంది ప్రతినిధులు, సోహార్దప్రతినిధులు, మరొక వందమంది ప్రేక్షకులు ప్రతినిధుల సమావేశానికి వచ్చారు. తీర్మానాలు రిపోర్టుల పైచర్చలలో ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.

రాష్ట్రయువజన ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. వి. వరసయ్య ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షత వహించారు. స్టాలిన్, గోట్వాల్డు, పొట్టి శ్రీరాములు తదితర మృతవీరులకు జోహారు లర్పించిన తర్వాత జిల్లా యువజన సంఘాధ్యక్షులు శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారు పాలనీ కార్యక్రమం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విదేశీయుల ప్రాభల్యం, భూస్వామ్య వ్యవస్థ రద్దుచేసి యువజనుల కొక్కులకు రక్షణ యిచ్చే ప్రభుత్వ స్థాపనకు యువకులు కృషిచేయాని నిర్దేశించే ఈ తీర్మానంపై చక్కని చర్చలు కొనసాగాయి. రాజధాని నిర్ణయం చేసేందుకు జరిగే శాసన సభ్యుల సమావేశం ముందు, అఖిలాంధ్ర కాన్ఫరెన్స్ జరపాలని విజ్ఞప్తి చేస్తూను, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్రరాష్ట్ర ఉత్సవం పెద్ద ఎత్తున జరపి ఆమర వీరుల సమాధులను, మందిరాలను అలంకరించి శపథం తీసుకోవాలని తీర్మానాలు చేశారు.

జిల్లా యువజన సంఘ కార్యకలాపాలపై జిల్లా సంఘాధ్యక్షులు రిపోర్టు యిచ్చారు. ఆ తర్వాత నూతన సంఘానికి అట్లూరి పూర్ణచంద్రరావుగారు అధ్యక్షులుగ, శ్రీ కాజ చంద్రం, యం. చెన్నారెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగ, ఆలుమంటి చంద్రశేఖరరావుగారు కార్యదర్శిగ, చదలవాడ చంద్రం, యం. ఆర్. సుందరరావుగార్లు, సహాయ కార్యదర్శులుగ, ఎన్నుకోబడ్డారు.

శ్రీ కామినేని ఈశ్వరరావుగారి దేహసౌష్టవ ప్రదర్శన.



శ్రీ సుందరయ్యగారు ఉపన్యసిస్తున్న దృశ్యం.
అధ్యక్షుడు : శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు.

కడప మార్కెట్టులో బియ్యం నిల్వ

రిలీఫు షాపులకు విడుదల చేయించాలని కలెక్టరు వద్దకు రాయబారం

కడప, మే 2

కడపపట్టణ ప్రజానీకం తరఫున ఒక రాయబారవర్గం మొన్నటిదినం కలెక్టరును కలుసుకొని ఒక మహజరు అందజేశారు. కడప లోని ఆపరేటివ్ హోల్ సేల్స్ స్టోర్సులోను, ప్రైవేటు స్టోర్సులోను మొత్తం 10 లక్షల రూపాయల ఖరీదుచేయు బియ్యం స్టాకువున్నదనీ, ప్రభుత్వం ధర నిర్ణయించకపోయిన ఫలితంగా అవి రిలీఫుషాపులకు విడుదల చేయబడలేదని తెలియజేశారు. స్టాకులో వున్న యీ నాసిరకం బియ్యాన్ని రెండవరకంగా పరిగణించి వెంటనే ధర నిర్ణయించాలని, తద్వారా అధికధరలతో బాధపడుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు సహాయపడాలని కోరారు.

కలెక్టరు సమాధానమిస్తూ, ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేస్తానన్నామని, అక్కడనుండి ఉత్తర్వులు రాగానే బియ్యం విడుదలచేస్తామని చేప్పారు. (వి. వి)

జైళ్ళలో నిర్బంధించి వుంచింది. డజన్ల కొలది రైతు కూలీ వీరులకు ఉరిశిక్షలు విధించింది. భూసీ కేసుల్లోఇరికించి కేసులు నడుపుతూంది. దీర్ఘకాల శిక్షలు విధించింది. ముఖ్యనాయకులపై కేసులు నడుపుతూ వుంది. బడ్జెట్ సమావేశంలో హోంమంత్రి వారంట్లు, కేసులూ లేవని చెప్పినతర్వాత నిర్ణయం తీసుకుని బయటకువచ్చి లీగలు కార్యకలాపాలలో పాల్గొంటున్న వారందరినీ దొంగ కేసులుపెట్టి జైళ్ళలో పెడుతూంది. బిందూఅసెంబ్లీలో చెప్పినతర్వాతకూడా వారంట్లు యింకనూ ఉపసంహరించకుండా అజ్ఞాతవాసానికి తరమడం, ఆయుధాలు దాచివుంచారనే మిషతో సోదాలు విచ్చలవిడిగా సాగించడాన్ని, దాడులు చేయడాన్ని, యీ మహాసభ తీవ్రంగా నిరసిస్తోంది. భూస్వామ్య దోపిడీ విధానాన్ని, దాని నిరంకుశత్వాన్ని కాపాడటానికే కాంగ్రెసు ప్రభుత్వం యీ పద్ధతులను అవలంబిస్తోందని యీ మహాసభ అభిప్రాయపడుతోంది. ఈ దారుణ నిర్బంధ విధానాన్ని ఎదిరిస్తూ తమ హక్కుల కొరకై పోరాడుతున్న తెలంగాణా రైతుకూలీ ప్రజానీకాన్ని యీ మహాసభ అభినందిస్తూ వారికి సంపూర్ణ సహాయసానుభూతులను అందజేస్తూంది.

చేమరుతుగా ఆంధ్ర తెలంగాణా రైతు కూలీ పోరాటాల్లో శిక్షలు పడ్డ వారందరినీ విడుదల చేయాలనీ, కేసులు ఉపసంహరించాలనీ, వారంట్లు రద్దు చేయాలనీ, సమిష్టి జరిమానాలు తిరిగి యిచ్చివేయాలనీ యీ మహాసభ మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వాలనుకోరుతూంది.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ సంఘ నూతన కార్యవర్గం

రేపల్లెలో జరిగిన ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ కూలీ మహాసభలో యీ క్రింది కార్యవర్గాన్ని రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు ; శ్రీ కాసేటి మోహనరావు (యం. పి.) ఉపాధ్యక్షులు : శ్రీ మంగళగిరి నానాదాసు (యం. పి.) శ్రీ కొరగపూడి జోసెఫ్ (యం. యల్.ఏ.) గార్లు. ప్రధాన కార్యదర్శి శ్రీ గుంటూరుబాపనయ్య (యం.యల్. ఏ). సహాయ కార్యదర్శులు: యాళ్ళబండి రంగనాయకులు, షేక్ కాలేషా.

కార్యవర్గ సభ్యులు

తూర్పు గోదావరి జిల్లా : సాకా వెంకట్రావు, గంజి నాగేశ్వరరావు, భూపతి నారాయణమూర్తి, ఇళ్ల చంద్రన్నగారలు.

పశ్చిమ గోదావరి జిల్లా : కొండ్రు సుబ్బారావు, పడాల శ్యామసుందరరావు, నేతల పోతరాజుగారలు.

గుంటూరు జిల్లా

తురుమెళ్ల గోవిందయ్య, బడుగు గట్లంతు, దోనే మోషే, అన్నింటి సీటర్ గార్లు.

కృష్ణా జిల్లా

కొండపల్లి రాఘవరావు, కంచి రామారావు, దేవనుందరం.

కడప జిల్లా

కె. దస్తగిరి.

నెల్లూరు జిల్లా

గన్నవేనయ్య.

అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులుగా ఆయా జిల్లాసంఘాల నిర్ణయానికి వదలి వేయబడినది.

నవసమాజ నిర్మాణానికి యువకులు నడుంకట్టాలి

కృష్ణాజిల్లా యువజన మహాసభలో ఆంధ్ర ప్రజానాయకులు శ్రీ సుందరయ్య ఉద్బోధ

వక్కలగడ్డ, మే 2

కాంగ్రెసు ప్రభుత్వం యువజనుల వికాసానికి పూనుకోలేదు సరికదా విశాలాంధ్ర భూమిపై 4 వేలమంది యువకులను తుపాకుల కెరజేసింది. ఈ ఆంధ్రవీరుల ఆశయసిద్ధికి యువకులు నడుం కట్టాలి, నవసమాజ నిర్మాణానికి సాగిపోవాలి" అని ఆంధ్ర ప్రజానాయకులు శ్రీ సుందరయ్యగారు 20 వేల మంది ప్రజలసభలో నిన్న ఇచ్చట ఉద్బోధించారు.

కృష్ణాజిల్లా యువజన వైజ్ఞానిక మహాసభల సందర్భంలో ఆఖరురోజున జరిగిన ఈబహిరంగసభ, మేదినోత్సవం ఒకేరోజున అవడంతో గ్రామమంతా ఎంతో ఆకర్షణీయంగా అలంకరించబడింది. ఉదయరి ముదలు నలుమూలల నుండి తండోపతండాలుగా యువకులు, ప్రజలు సభకరుదెంచారు.

సభకు జిల్లా యువజన సంఘాధ్యక్షులు శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారధ్యక్షత వహించారు.

సుందరయ్యగారు తమ ఉపన్యాసంలో యింకా ఇలా అన్నారు :

"ఈవేళ అంతర్జాతీయ పండుగ, మేదినం. అనేక దేశాలలో అసంఖ్యాక వీరులు స్వేచ్ఛా స్వాతంత్ర్యం, సమతల కోసం రక్తబలిదానం చేశారు. సోవియట్, చైనా తదితర దేశాలలో స్వర్గతుల్యమైన సమాజాలను సాధించారు. ఆవిధంగానే మనవీరుల త్యాగం వృథాకాదు. యువకులందరు ఇప్పుడేర్పడుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రజాతంత్ర రాష్ట్రంగా చేయుటకు కృషిచేయాలి. అప్పుడే వారి జీవితాలు వికసించుతాయి." అన్నారు.

అనంతరం శ్రీ సుందరయ్యగారుపంచవర్ష ప్రణాళిక ఆచరణలోనిప్రయోజనకరమైనదని, దానివలన ప్రజల జీవన పరిస్థితులలో వచ్చే వికాసం శూన్యమని అన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేదిపోయి కాంగ్రెసు ప్రభుత్వం జమీందార్ల, భూస్వాముల రక్షణకై ప్రజలపై నిర్బంధ విధానం సాగించిందనీ, ఒక్క దివితాలూకాలోనే 41 మంది ప్రజాసేవకులను కాల్చివేసిందనీ శ్రీ సుందరయ్యగారు సభికులకు గుర్తుచేసి, భారతదేశం పరిస్థితులతో నవచైనా పరిస్థితులను పోల్చివచూపారు.

ప్రజారాజ్యంలోనే వికాసం

నవచైనాలో భూ సంస్కరణలలో ప్రజలు ఎంతో ఐక్యతతో మహోత్సాహంతో పాడిపంటలు వృద్ధిచేసుకుంటున్నారని, రష్యాలో కూడా అదేవిధంగా సౌభాగ్యం, సుఖ సంపదలు పెంపొందించబడ్డాయనీ సుందరయ్యగారు పేర్కొన్నారు.

సభా ప్రారంభంలో దేహసౌష్టవ ప్రదర్శనచేసిన శ్రీ కామినేని ఈశ్వరరావుగారిని సుందరయ్యగారు ఉదహరిస్తూ, మన దేశంలో ఎముక పుష్టిగల యువకులు, అపార ప్రకృతి సంపద, కొల్లలుగా ఉన్నా బూడిదలో పోసిన పన్నీరువలె పరిస్థితి ఉందనీ, ప్రజారాజ్య స్థాపన జరిగినప్పుడే, సర్వతోముఖ వికాసం కల్గుతుందని అన్నారు. గ్రామాభ్యుదయానికు ధరల నీకాన్ని యుద్ధ కేంద్రంగా మార్చే యత్నాలను కూడా యువకులు అరికట్టాలి" అని సుందరయ్యగారు ఉద్బోధించారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. ఆర్. దామోదరం, ఆంధ్ర రాష్ట్రోద్యమంలో విద్యార్థుల పాత్రను వివరించారు.

శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారు మహాసభ తీర్మానాలు వివరించిన పిదప ఊరేగింపు ప్రజానాట్యమండలి "ఆర్తనాదాలు", "పైపై" తిరువూరు దళంవారు "వీర కుంకుమ" ప్రదర్శించారు.

మహాసభా విశేషాలు

1947 చినఓగిరాల మహాసభ తరువాత జరిగిన కృష్ణాజిల్లా యువజన వైజ్ఞానిక మహాసభలు యువకుల శక్తి అజేయమని ఎన్ని నిర్బంధాలు వచ్చినా ఎదుర్కొని యువకులు ముందుకు సాగిపోతారని చాటే విధంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి 150 మంది ప్రతినిధులు, సోహార్దప్రతినిధులు, మరొక వందమంది ప్రేక్షకులు ప్రతినిధుల సమావేశానికి వచ్చారు. తీర్మానాలు రిపోర్టుల పైచర్చలలో ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు.

రాష్ట్రయువజన ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. వి. వరసయ్య ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షత వహించారు. స్టాలిన్, గోట్వాల్డు, పొట్టి శ్రీరాములు తదితర మృతవీరులకు జోహారు లర్పించిన తర్వాత జిల్లా యువజన సంఘాధ్యక్షులు శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావుగారు పాలనీ కార్యక్రమం తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. విదేశీయుల ప్రాభల్యం, భూస్వామ్య వ్యవస్థ రద్దుచేసి యువజనుల కొక్కులకు రక్షణ యిచ్చే ప్రభుత్వ స్థాపనకు యువకులు కృషిచేయాని నిర్దేశించే ఈ తీర్మానంపై చక్కని చర్చలు కొనసాగాయి. రాజధాని నిర్ణయం చేసేందుకు జరిగే శాసన సభ్యుల సమావేశం ముందు, అఖిలాంధ్ర కాన్ఫరెన్స్ జరపాలని విజ్ఞప్తి చేస్తూను, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్రరాష్ట్ర ఉత్సవం పెద్ద ఎత్తున జరపి ఆమర వీరుల సమాధులను, మందిరాలను అలంకరించి శపథం తీసుకోవాలని తీర్మానాలు చేశారు.

జిల్లా యువజన సంఘ కార్యకలాపాలపై జిల్లా సంఘాధ్యక్షులు రిపోర్టు యిచ్చారు. ఆ తర్వాత నూతన సంఘానికి అట్లూరి పూర్ణచంద్రరావుగారు అధ్యక్షులుగ, శ్రీ కాజ చంద్రం, యం. చెన్నారెడ్డిగార్లు ఉపాధ్యక్షులుగ, ఆలుమంటి చంద్రశేఖరరావుగారు కార్యదర్శిగ, చదలవాడ చంద్రం, యం. ఆర్. సుందరరావుగార్లు, సహాయ కార్యదర్శులుగ, ఎన్నుకోబడ్డారు.



ఆంధ్ర వ్యాయామ కళాశాల (విజయవాడ) ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో తీసిన ఛాయాచిత్రం. శ్రీ మాగంటి సీతారామదాసుగారు, అయ్యదేవర కాళేశ్వరరావుగారికి పూలమాల వేస్తున్న దృశ్యం. వేదికపై కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ గోపాలస్వామి, ఉపాధ్యక్షులు దోర్బల శేషాద్రిశాస్త్రి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వగైరాలు ఆసీనులై ఉన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు

వైజ్ఞానిక ప్రదర్శనలలో మొత్తం 15 దళాలు పాల్గొన్నాయి. జిల్లాలో వున్న వివిధ రకాల కళారూపాలను యువకులు ప్రదర్శించగా, 28, 29, 30 తేదీలలో వేలాది ప్రజలు చూసి హర్షించారు. తిరువూరు అభ్యుదయ నాట్యమండలి వారి 'వీరకుంకుమ'కు ప్రథమ బహుమతి, పూటుకూరి ప్రజానాట్యమండలి వారి'ఆర్తనాదాలు'కు ద్వితీయ బహుమతి; అత్యుత్తమ నటుడుగా శ్రీ రాఘవకు(ఆర్తనాదాలలో తండ్రిపాత్ర) చిత్రవేషాలలో గుడివాడ,బందరు కార్మికుల దళాలకు ప్రథమ ద్వితీయ బహుమతులు యివ్వబడ్డాయి. అదే విధంగా పాటలపోటీలు, వ్యాసరచన,ఉపన్యాస పోటీలు, సమిష్టి గేయాలలో కూడా ఉత్సాహంగా పోటీలు జరిగాయి. మహాసభ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సోవియట్, చైనా చిత్రకళా ప్రదర్శనాలకూడా ఎంతో ఆకర్షణీయంగా జరిగాయి.

డోరేగింపు

బహిరంగసభరోజునవక్కలగడ్డలో ఉత్సాహపూరిత వాతావరణంతో నిండిపోయింది. ఉదయం చిట్టూరునుండి బ్యాండు వాయిద్యాలతో అమర వీరుడు తోట్టెంపు నారాయణరావుచేర ఒక ప్రభవచ్చింది. సాయంకాలమయ్యేసరికి సుందరయ్యగారిని తీసుకుని వల్లపల్లినుండి వెయ్యిమంది యువకులు యువజన జెండాలతో, చక్కటి క్రమశిక్షణతో వక్కలగడ్డ, చిట్టూరు గ్రామాల్లో ఊరేగింపు జరిపారు.

వ్యాయామ ప్రదర్శన

రాత్రి 9 గంటలకు ప్రారంభమైన బహిరంగసభలో ముందు కోడి రామమూర్తి ప్రకృతి చికిత్సాలయం నిర్వాహకులు శ్రీ కొల్లి రంగదాసు చౌదరిగారి శిష్య బృందం వ్యాయామ ప్రదర్శన లిచ్చారు. ముందు ఆసనాలు ప్రదర్శించారు. ఆతర్వాతఅంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన శ్రీ కామినేని ఈశ్వరరావుగారు (26 సం॥) తమ పాత రికార్డులన్నిటినీ 'మంచి' బరువులు ఎత్తి ఫ ప్రదర్శించారు. కండరాల కదలికలు, అవయవసౌష్టవ ప్రదర్శనలు యిచ్చారు. వీరి ప్రతిభను కొనియాడుతూ జిల్లా యువజన సంఘం ఒక వెండిపాత్ర, దివితాలూకా యువజన సంఘం ఒక పతాకం బహూకరించారు. ఈశ్వరరావుగారు తన హెల్సింకీయాత్ర విశేషాలు చెబుతూ, యువకుల వికాసానికి ప్రభుత్వసహకారంఅవసరమనిఅన్నారు. వ్యాయామ ప్రదర్శనలు, బహిరంగసభ వైజ్ఞానికకార్యక్రమాలకు 20 వేల మంది ప్రజలు హాజరైరి.

పోలవరం పోలీసుల దుండగాలు

శ్రీ బలాత్కారానికి యత్నం

పోలవరం, ఏప్రిల్ 30

పోలవరం (ప. గో.) లోని పోలీసు కానిస్టేబుల్సు నెం. 284, 507 గల కృపాసాగరం, ఆశీర్వాదం అనువారలు 26-4-58 వ తేదీన నారణాల తిరుపతి అను ఆసామి ఆడువారితో సినిమా నుండి తిరిగివస్తుండగా దోవలో ఆటకాయించి వారికోడలని బలాత్కరించ ప్రయత్నించారు. ఆ తరువాత పోలీసులు ప్రతిఘటించగా స్టేషనుకు లాగుకొనివెళ్ళి త్రాగాడనే దొంగ కేసు పెట్టుటకు ప్రయత్నించారు. ఈ విషయం శాసనసభ్యులకు, జిల్లా ఆఫీసరులకు తెలియపరచబడింది. ఫలితంగా పోలీసు ఉన్నతాధికారులు ఇటీవల గోదావరి పోలీసులు చిత్రహింస చేయుచుండిన విషయం పాఠకులకు విదితమే. (సు. వి.)

ముఖ్య ప్రకటన

మే 1 వ తేదీనుంచి బుక్ పోస్టుకు 0-0-9 నుంచి 0-1-0 కు పెంచారు. కాబట్టి యికముందు విశాలాంధ్రకు వార్తలు పంపేవారు 0-1-0 బిళ్ళ అతికించి పంపాలి. అదనపు బరువు ప్రతి 2½ తులాలకు 0-0-6 అతికించాలి. బుక్‌పోస్టు కవరు మూసి పంపరాదు.

మేనేజరు
విశాలాంధ్ర

రేడియో

మే : 7 గురువారం

విజయవాడ (357.1 మీటర్లలో)

ఉదయము : 7-0 (తె. వా); 7-15 మద్రాస్ వలె; 7-30 మద్రాస్ వలె; 8-0 (ఆం. వా); **మధ్యాహ్నం : 1-0** మద్రాస్ వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 4-0వాద్యసంగీతం; **సాయంత్రం : 5-30** టి. కె. యశోదాదేవి; 5-50 కొమాండూరి అనంతాచార్యులు : వీణ; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-15 సంగీతశిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 గానసు

ఆంధ్ర కాంగ్రెస్-ఆంధ్ర మంత్రుల వివాదం

సంజీవరెడ్డిగారి ఆదేశాలు పస్తుతం పాటించబోమని శంకరరెడ్డి ప్రకటన

మద్రాసు, మే 4

"ఆంధ్ర శాసనసభ ప్రత్యేకంగా ఏర్పడ్డప్పుడు నాయకుడిగా వ్యవహరించడానికి మాత్రమే సంజీవరెడ్డిగారిని ఎన్నుకున్నాం. ఆంధ్ర శాసనసభ ప్రత్యేకంగా యింకా ఏర్పడలేదు. సంజీవరెడ్డిగారి ఆదేశాలను భవిష్యత్తులో మాత్రమే పాటించగలం" అని స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ వాయుకంటి శంకరరెడ్డిగారు ఇవాళ పత్రికా విలేఖరులతో చెప్పారు. "మీరు సంజీవరెడ్డిగారిని నాయకుడిగా ఎన్నుకున్నప్పుడు వారి ఆదేశాలను పాటించడం మీధర్మంకాదా?"అని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా శంకరరెడ్డిగారు పైవిధంగా చెప్పారు.

మద్రాసు ప్రభుత్వంలో మంత్రులుగా వున్నంతకాలం ఆంధ్రమంత్రులు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారి ఆదేశాలను మాత్రమే పాటించగలరని శంకరరెడ్డిగారు తెలియజేశారు. తాము ఒక్కరే సంజీవరెడ్డిగారికి లేఖవ్రాయడంకంటే ఆంధ్రమంత్రు లందరూ కలసి ప్రకటనచేయడం మంచిదని భావించి ఒకసంయుక్త ప్రకటన చేశారని శంకరరెడ్డిగారుఅన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సత్యనారాయణరాజు ఈ వ్యవహారాన్ని చర్చించడానికిగాను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సమావేశం జరపాలని సూచించినట్లు తమకు తెలిసిందని శంకరరెడ్డిగారన్నారు.

"ఆసమావేశంలో ఆంధ్రమంత్రులపై విశ్వాసం ప్రకటించమని కోరగలరా?" అని ప్రశ్నించగా "విశ్వాసం, విశ్వాసరాహిత్యం ప్రస్తావన లేనేలేదు. సంజీవరెడ్డిగారు ఆంధ్రశాసనసభ యేర్పడ్డప్పుడు మాత్రమే నాయకుడిగా వ్యవహరించగలరు. ఇప్పుడు వారి ఆదేశాల ప్రసక్తి లేదు" అన్నారు.

ఇదిమద్రాసు "ప్రభుత్వ విచ్ఛిత్తికి" సంబంధించిన సమస్య గనుక హైకమాండు జోక్యం వుంటుందా?" అని అడగ్గా "హైకమాండువారు దీన్ని ఆంధ్ర కాంగ్రెసు గృహ కల్లోలంగా వర్ణించుతున్నారు. అందువల్ల వారు జోక్యం కల్గించుకోక పోవచ్చు" అని మంత్రిగారన్నారు. (వి. వి.)

ఆంధ్ర రాజధాని స్థల నిర్ణయం

మే 28 న ఆంధ్ర కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశం

మద్రాసు, మే 4

ఆంధ్రరాజధాని ఎక్కడ ఏర్పాటు చేయాలో సూచించే నిమిత్తం, మే 28 వ తేదీ సాయంకాలం 3 గంటలకు మద్రాసు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలోని ఆంధ్ర సభ్యుల సమావేశం జరుగుతుంది.

ఆ అసెంబ్లీకి, కౌన్సిల్‌కు చెందిన ఆసోసియేట్ ఆంధ్రసభ్యులుకూడ ఈ సమావేశానికి ఆహ్వానింపబడతారని తెలుస్తున్నది. కృషికార్ లోక్‌పార్టీ సభ్యులే కాక, కొందరు స్వతంత్రులుకూడ ఆసోసియేట్ సభ్యులుగా చేరినారని తెలుస్తున్నది. రాజధాని స్థల నిర్ణయం, దానికి సంబంధించిన ఇతర విషయాలను గురించి చర్చించేందుకై శ్రీ టి. ప్రకాశం పంతులుగారి బస లో మే 27 వ తేదీ సాయంకాలం 3 గంటలకు ప్రజాసోషలిస్టుపార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి ఆంధ్ర సభ్యులు మాత్రమే హాజరవుతారని తెలుస్తున్నది.

ఆంధ్ర శాసన సభ్యులు జూన్ 1 వ తేదీన సమావేశమై, ఆంధ్ర రాజధాని ఎచ్చట ఉండాలో అధికార రీత్యా చర్చించి ఒక నిర్ణయానికి వస్తారనే సంగతి పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనుంచి రాజీనామా ఇచ్చిన భోపాల్ సభ్యుడు సయ్యద్ ఖాన్‌రజ్మీ ప్రజా సోషలిస్టు పార్టీలో చేరడానికి నిశ్చయించుకున్నారు.

కాంబోడియాలో ప్రజా విముక్తి పోరాట ప్రజ్వలన

ఫ్రెంచి సేనలపై ముమ్మరంగా దాడులు

హాంకాంగ్, మే 4

కాంబోడియాలోకూడా ప్రజావిముక్తిసేనఏర్పడి, ఫ్రెంచి సామ్రాజ్య వాదులపై ప్రతిఘటన పోరాటం ప్రారంభించిందని నన్‌చైనా వార్తాసంస్థ ఈ వేళ ప్రకటించింది.

డిసెంబరు, మార్చి మాసాల మధ్య కాంబోడియా ప్రజాసేన, ఫ్రెంచిసేనల మీద 30 సార్లు దాడితీసి, విశేష నష్టం కలిగించిందని ప్రకటన తెలిపింది. కొంతమంది ఉన్నత ఫ్రెంచి పైనికాధికారులు, ఫ్రెంచి కీలుబొమ్మ గవర్నర్లు చనిపోయారు.

కాంబోడియాలో ఫ్రెంచివారు తయారుచేసిన కీలుబొమ్మ పైనికదళాలు అనేకం ఈ ప్రజాసేనలో చేరిపోయాయి,

ఫ్రెంచి వారికి అమెరికావారు సప్లయిచేసిన టాంకులు, సాయుధ శకటాలు, తుపాకులు, వగైరా యుద్ధ సామగ్రికూడా ఈ సేన వశమయిందని నన్‌చైనా వార్తాసంస్థ తెలిపింది.

ఫ్రెంచివారి సహాయానికి అమెరికన్ విమానాలు

వాషింగ్టన్, మే 4

లావోస్‌లోని ఫ్రెంచి సేనలకు సహాయంగా అమెరికావారు 30-35 పెద్ద రకం విమానాలను పంపారని మాస్కోగా తెలుస్తుంది. ఫ్రెంచివారికి కావలసిన మిలిటరీ సప్లయిలు చేస్తామని అమెరికా విదేశాంగ మంత్రి డల్లస్ మొన్న చేసిన ప్రకటన నమ్మదగినదే ఈ విమానాలను పంపడం జరుగుతూందట.

ఇప్పుడు పంపుతూన్న విమానాల్లో ఒక్కొక్కటి 64 మంది సాయుధ పైనికులను రవాణా చేయగలవట.

రెండు రోజుల్లో మూడు అమెరికా యుద్ధ నావలు బలి

కొరియా ఘటనలు

లండన్, మే 4

కిరిన్ దీవి ప్రాంతంలో ఉత్తర కొరియా కోస్తా ఫిరంగిదళం ఒక శత్రు యుద్ధనావను ముంచి వేసింది.

నిన్న రెండు అమెరికన్ యుద్ధ నావలు ఇదే విధంగా ముంచివేయబడ్డాయి.

ఈవేళ ఉత్తర కొరియన్ పైనికులు అయిదు శత్రు విమానాలను నేలకూల్చారు.

జకోస్లోవేకియాలో ఖైదీల విడుదల

చాలమందిపై శిక్షలు తగ్గింపు

లండన్, మే 4

జకోస్లోవేకియా ప్రభుత్వం నిన్న ఖైదీల విడుదలను ప్రకటించింది. దీని ప్రకారం రెండేళ్ళ తక్కువ శిక్షపడిన వారిని, ఇంకొక ఏడాదికాలమే శిక్ష మిగిలి ఉన్నవారినీ, రెండేళ్ళ కన్నా తక్కువ శిక్ష పడిన గర్భవతులను విడుదలచేస్తున్నారు.

ఈ ప్రకటనతో యావజ్జీవ శిక్షలను 20 ఏళ్ళకు తగ్గిస్తున్నారు. జబ్బుపడిన వారిని, అరవైఏళ్ళ పైబడినపురుషులకు, 55 ఏళ్ళ పైబడిన స్త్రీలకు శిక్షలు సగానికి తగ్గించారు.

విచ్ఛిన్న చర్యలలో పాల్గొన్న వారికీ; ప్రభుత్వం, కో ఆపరేటివ్ సంస్థల ఆస్తులను దొంగిలించినవారికీ; ప్రపంచ శాంతి రక్షణచట్టాన్ని వ్యతిరేకించిన వారికి ఈ ప్రకటన వర్తించదు.

ఆచార్య కృపలానీ నామినేషన్

ప్రజాసభ ఉపఎన్నికకు

భావ్‌నగర్, మే 4

భావ్‌నగర్ - పూర్ణియా నియోజకవర్గంనుంచి ప్రజాసభకు జరుగనున్న ఉపఎన్నికకు ప్రజా-సోషలిస్టుపార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ నిన్న నామినేషన్ దాఖలుచేశారు.

కృష్ణమీనన్

స్టేట్స్ కౌన్సిల్ ఉపఎన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థిగా నియామకం

న్యూఢిల్లీ, మే 5

మద్రాసు రాష్ట్రాన్నుండి స్టేట్స్ కౌన్సిల్‌కు జరగే ఉపఎన్నికకు లండనులో మాజీ భారత హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను తన అభ్యర్థిగా నిలబెట్టడానికి కాంగ్రెసుపార్టీ నిర్ణయించింది.

రక్షణశాఖా మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్ మరణం వలన స్టేట్స్‌కౌన్సిల్లో ఈ ఖాళీ ఏర్పడింది.

గని కార్మికుల సమ్మె

మే 22 న ఒకరోజు మాత్రం చేయడానికి నిర్ణయం

కలకత్తా, మే 5

భారతదేశంలోని గని కార్మికులందరూ అంటే సుమారు 5 లక్షలమంది మే 22 న తేదీన ఒక్కరోజు "లాంఛనప్రాయపు సమ్మె" చేస్తారని భారత జాతీయ గని కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ దేవేన్ సేన ఒక ప్రకటనచేస్తున్నారు. ఈ సమాఖ్య వారు ప్రభుత్వానికి సమర్పించిన 14 సూత్రాల ప్రణాళికను గురించి సమాలోచించే నిమిత్తం కొత్త కన్సీలియేషను బోర్డును నియమించాలని కోరడమే యీ సమ్మె ఉద్దేశం.

గుంటూరు బ్రిటిష్ ఇండియన్ పొగాకు కంపెనీ లాకౌటు

కార్మికసంఘాన్ని విచ్ఛిన్నం చేయుటకు యజమానుల కుట్ర

గుంటూరు, మే 5

గుంటూరు బి. సి. టి. కంపెనీ మేనేజిమెంటు ఈనెల 2 వ తేదీన కార్మిక సంఘమును విచ్ఛిన్నపరిచే ఉద్దేశ్యంతో తమకు తొంగ్లుతెన కొందరు గూండాలను పురికొల్పిన ఫలితంగా ఇద్దరు స్త్రీ కార్మికులను కంపెనీవైపున ఈ గూండాలు కొట్టారు. తీవ్రమైన దెబ్బల ఫలితంగా ఈ ఇద్దరూ స్పృహ లేకుండా పడిపోయారు. ఈ వార్త తెలిసిన వెంటనే లోపల పనిచేస్తున్న 1500 మంది కార్మికులు పనిమాని గేటుకు వచ్చారు. ఈ దుశ్చర్యకు సమాధానం చెప్పాలని కార్మికులు మేనేజిమెంటును అడిగారు. కంపెనీ మేనేజరు డి. యన్. మూర్తిగారు వెంటనే పోలీసులను రప్పించి, లేనిపోని ఉద్రిక్త వాతావరణాన్ని కల్గించి కార్మికులను భయపెట్టి లాంగడీయాలని ప్రయత్నించారు.

అక్రమ లాకౌటు

కాని కార్మికులు యావన్మంది ప్రశాంతంగా సుశిక్షితంగా ఉండి తమకు జరిగిన అన్యాయానికి తగు సమాధానం యివ్వాలని కోరారు. వెంటనే ఇది సాకుగా తీసుకొని మేనేజిమెంటు 'గంద్రగోళ పరిస్థితుల దృష్ట్యా' కంపెనీ లాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు. కంపెనీలో సరుకులు పోలీసు అండతో నెమ్మదిగా ఇతర బ్రాంచీలకు తరలించి ఇచ్చట పనిలేకుండాచేసి, కార్మికులను నొడ్చి లొంగదీయాలని మేనేజిమెంటు ప్రయత్నించారు. కాని కార్మికులు ఈకుట్రను భగ్నంచేస్తూ, వెంటనే లాకౌటు ఆపుచేయాలని, కంపెనీ ఆవరణలో ఎట్టి అశాంతి వాతావరణ పరిస్థితులు ఏర్పడినా, తాము బాధ్యత వహించుతామనీ, పనిలోనికి పోవడానికి సిద్ధంగా ఉన్నామనీ, మేనేజిమెంటుకు ప్రభుత్వాధికారులకు వ్రాతపూర్వకంగా తెలిపారు. కాని మేనేజిమెంటు లెక్కచేయక, లాకౌటును కొనసాగించుతున్నారు. కార్మికులకు పనిలేకుండా చేసేదృష్టితో సరుకులు గేటు బ్రాంచీలకు తరలించే మేనేజిమెంటు ప్రయత్నాలు కొనసాగకుండా కార్మికులుప్రశాంతంగా కంపెనీని కాపలా కాస్తున్నారు. నిన్న సాయంత్రం జిల్లాకలెక్టరు, జిల్లాపోలీసు సూపరిండెంటుగార్లు కలగజేసుకుని కంపెనీ మేనేజిమెంటుచే మూడు రోజుల పాటు కంపెనీలోనుండి పొగాకు తరలించకుండునట్లును, యీలోపల లేబర్ కమిషనర్‌ద్వారా, సమ్మెను పరిష్కరించుకొనునట్లును ఒప్పించుకొని కార్మికులు పికెటింగ్ చేయుట మానారు.

సంప్రదింపులలో కార్మిక ప్రతినిధులు శ్రీవారెడ్డి మల్లిఖార్జునరావు, కె. మల్లయ్యలింగం, కనపర్తి నాగయ్యగార్లు పాల్గొన్నారు. పట్టణంలో అన్ని కార్మికసంఘాలవారు పొగాకు, లాగుడుబండ్లు, మున్సిపల్, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బి. వి. టి. కంపెనీ కార్మికులకు బియ్యం, డబ్బు, వాలంటీర్లను విరివిగా పంపి సాయం చేస్తున్నారు. ఈ బి. ఇ. టి. కంపెనీ కార్మికులు తమ జీతాల పెంపుదల మొదలగు కోర్కెల సాధనకు యీ నెల 10 వ తారీఖునుండి సమ్మెచేయుటకు నోటీసు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

(వి. వి.)

పార్లమెంటు సభల అధ్యక్ష ఉపాధ్యక్షులు

జీతభత్యాల బిల్లుపై స్టేట్స్ కౌన్సిల్లో చర్చ

న్యూఢిల్లీ, మే 4

పార్లమెంటు సభల అధ్యక్ష ఉపాధ్యక్షుల జీతభత్యాలను నిర్ణయించే బిల్లుపై ఈవేళ స్టేట్స్ కౌన్సిల్లో చర్చ ప్రారంభమైంది.

ఈ బిల్లు యింతకు ముందు ప్రజాసభచే ఆమోదించబడింది.

ప్రజాసభ స్పీకర్, స్టేట్స్ కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా ఉండే ఉపాధ్యక్షుడు తాము ఆ పదవులకు ఎన్నిక కాగానే తమ రాజకీయ పార్టీలకు రాజీనామా యివ్వాలని ప్రతిపక్ష సభ్యులంతా సూచించారు.

ప్రస్తుత ఉపాధ్యక్షుడైన డాక్టర్ రాధాకృష్ణ ఏ ఒక్క రాజకీయపార్టీకి చెందినవారు కాదు. అలాగే యికముందుకూడా ఏ పార్టీకీ చెందని ప్రముఖ వ్యక్తినే ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొనే సాంప్రదాయాన్ని కొనసాగించాలని సభ్యులు సూచించారు.

శ్రీ భార్గవయాదవకుంజ్రూ (స్వతంత్ర) మాట్లాడుతూ వీరి జీతాలు కన్‌సాలిడేటెడ్ ఫండ్స్‌నుండి చెల్లించబడతాయి కాబట్టివారు ఏ పార్టీకిచెందరాదన్నారు. ఈవిషయంలో కాంగ్రెస్‌పార్టీ సాంప్రదాయాన్ని స్థాపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇదివరగిన పక్షంలో యితర పార్టీలవారు స్పీకర్ నియోజకవర్గంలో పోటీ చేయకుండా సహకరించగలవన్నారు.

కాంగ్రెసుపార్టీ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలోని పరిస్థితులదృష్ట్యా యిదిసాధ్యంకాదన్నారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వశిష్ట నారాయణశర్మ ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ రద్దు చేసింది.

బళ్ళారి హరిజనుల క్షేమం ఆంధ్రలోనే

జస్టిస్ మిశ్రాకు రాయసంఘపు విజ్ఞప్తి

బళ్ళారి, మే 4

ఆయూరు శాసన సభ్యులు శ్రీ గి. మల్లయ్య, శ్రీ టి. బ్రహ్మయ్యలు సూరు, ఆంధ్రరాష్ట్రంలోనే బళ్ళారి తాలూకాను చేర్చవలసిన అవసరాన్ని వివరించారు. హరిజనులకు ఇంతవరకూ అందుబాటులోవున్న స్కాలర్‌షిప్పులు, తదితర విద్యా సౌకర్యాలు మైసూరు రాష్ట్రి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మైసూర్‌లో బళ్ళారిని చేర్చనట్లయితే లభ్యంకాక పోవచ్చునని చెప్పారు.

ఆంధ్ర రాష్ట్రంలోనే బళ్ళారి తాలూకాను చేర్చాలని కోరుతూ, తాలూకాలోని అనేక పంచాయితీ బోర్డులు చేసిన తీర్మానాలు మిశ్రాకు నివేదించ బడ్డట్టు తెలుస్తున్నది.

కర్నాటక విద్యార్థిసంఘం, కొంతమంది క్రైస్తవ మతాధికారులుమిశ్రాను కలుసుకుని బళ్ళారి తాలూకాను మైసూరులో చేర్చాలని, అభ్యర్థించారు.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ఉపసంఘం నేటి మధ్యాహ్నం జస్టిస్ మిశ్రాను కలుసుకుని బళ్ళారి పట్టణంతో సహా బళ్ళారి, మోకా, రూపనగుడి ఫిర్కాలు ఆంధ్ర ప్రాంతాలని రుజువుచేసే వివరాలతో 15 పేజీల మెమొరాండం సమర్పించారు. కళా వెంకట్రావు, అల్లూరి సత్యనారాయణరాజు, హెచ్. సీతారామరెడ్డి, టి. యన్. వెంకట సుబ్బారెడ్డిగార్లు ఈ ఉపసంఘం సభ్యులు.

బళ్ళారి నగరంలో ఆంధ్రులుగాని, కన్నడులుగాని పూర్తి మెజారిటీగా లేరని అయితే ఆంధ్రులుకన్నడులకంటె ఎక్కువగా వున్నారని, ఈ పరిస్థితులలో నగరంలోని ముస్లిముల అభిప్రాయం సేకరించాలని వారు తమ మెమొరాండంలో సూచించారు. ముస్లిములలో అధిక సంఖ్యాకులు బళ్ళారి నగరాన్ని ఆంధ్రలో చేర్చాలని కోరుతున్నారనికూడా పేర్కొన్నారు. బళ్ళారి - రాయదుర్గరోడ్డు, బళ్ళారి మోకారోడ్డు, ఎర్రగుడి - ఆలూరు రోడ్డులు సరిహద్దులుగావుండే ప్రాంతమైనా ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలని సూచించారు.

బళ్ళారిలో కుట్టుపనివారు, సినిమా హాలుల ప్రొజెక్షనిస్టులుకూడా ఆంధ్ర రాష్ట్రంలోనే బళ్ళారిని చేర్చాలని అభ్యర్థించారు. ముస్లిం యువజన సంఘం వారు, మహారాష్ట్ర సూర్యవంశక్షత్రియ సంఘంవారు కూడా ఆంధ్రుల వాదనలను బలపరిచారు.

ట్రాము కార్మికుల కోర్కెలు

ముఖ్య మంత్రికి కార్మిక ప్రతినిధుల నివేదన

మద్రాసు, మే 4

సుమారు 500 మంది ట్రాము కార్మికులు నేడు ముఖ్య మంత్రికి తమ కోర్కెలను విన్నవించుకోడానికి సెక్రెటేరియట్‌కు వచ్చారు. వీరిలో కొంతమంది స్త్రీలు కూడావున్నారు.

మద్రాసు ట్రాము వర్కర్స్ అసోసియేషన్ కార్యదర్శి యం. కె. రంగనాథన్, ప్లీడరీ ఆఫీసర్ యస్. సి. కృష్ణన్, కార్యవర్గ సభ్యుడు ఎ భక్తవత్సలుగార్లు ట్రాము కార్మికుల తరఫున ముఖ్య మంత్రిని కలుసుకుని కార్మికుల కోర్కెలను నివేదించారు.

ట్రాము కార్మికులు జీతాలు లేక చాల బాధపడు తున్నారు కాబట్టి ట్రిబ్యునల్ ముందు తగాదా విచారణలో వున్నప్పటికీ కార్మికులకు కంపెనీచేత జీతాలు యిప్పించాలని, లేదా మద్రాసు ప్రభుత్వమే ట్రాములను నడిపి కార్మికులకు జీవనోపాధి కల్పించాలని కార్మిక ప్రతినిధులు కోరారు.

ముఖ్యమంత్రిగారు కార్మికుల కోర్కెలను గూర్చి ఆలోచించగలమని జవాబిచ్చారు. (వి. వి.)

సంగ్రామల బిల్లు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ యం. యస్. గురుస్వామి (పి. యస్. పి. ప్రొటెస్టు) ఈ బిల్లు అనుకున్నంత "నిష్ప్రయోజకరం"గా లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం పెట్టుబడి పెట్టి ఆధునికీకరించిన పరిశ్రమలను సాధ్యమైనంతగా సంగ్రహించేటట్లు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని సూచించారు.

శ్రీ వి. ఎ. గాంధి (కాంగ్రెసు - బొంబాయి) మాట్లాడుతూ 50 మంది కార్మికులకు తక్కువగా పనిచేసే ఫాక్టరీలరుకూడా అని అత్యధిక ఉత్పత్తిని సాధించే దృష్టిలో ఈ బిల్లు పరిధి పెంచేట్లు చూడాలన్నారు.

శ్రీ యస్. వి. గాడ్గిల్ (సిఫారుల్ల సంఘ అధ్యక్షులు) బిల్లును బలపరచుతూ మేనేజిమెంటు సభ్యులుగా ఉన్న పరిశ్రమాధిపతులు దీన్ని ఈ బిల్లు వలన భయపడవలసిన పనిలేదన్నారు. మేనేజిమెంటు సరిగా లేనప్పుడే ప్రభుత్వం వశపరచుకొంటుందని వివరించారు.

టి. యస్. సింగ్ (కాంగ్రెసు ఉత్తర ప్రదేశ్) ప్రతిఒక్క పరిశ్రమనూ జాతీయం చేయడానికి ప్రయత్నించరాదన్నారు. పంచవర్ష ప్రణాళిక లక్ష్యంకూడా అది కాదన్నారు.

సారంగధరదాస్ (పి. యస్. పి.) బిల్లును బలపరచారు.

శ్రీ జోకిమ్ ఆల్వా (కాంగ్రెసు - బొంబాయి) విదేశ కంపెనీలు ఏ ఒక్క భారతీయ పరిశ్రమను దెబ్బతీయకుండా ప్రభుత్వం చూడాలన్నారు.

చర్చకు పరిశ్రమల మంత్రి సమాధానం చెప్పిన తరువాత బిల్లు ఆమోదించబడింది.

బిల్లుపై క్లాజు వారీ చర్చ రేపు జరుగుతుంది.

ఇందిరాగాంధి సోవియట్ పర్యటన

లండన్, మే 4

సోవియట్ యూనియన్‌లో తాను మూడు వారాలపాటు పర్యటించగలనని ప్రధాని నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ విలేఖరులతో చెప్పారు. శ్రీమతి గాంధి నిన్నటే ఇక్కడికి వచ్చారు.

సోవియట్‌లో ఇండియారాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ ఆహ్వానంపై తాను మాస్కో వెడుతున్నట్టు ఇందిరాగాంధి వెల్లడించారు. అయితే మాస్కో సందర్శనం పైవేట్ వ్యవహారమన్నారు. విలేఖరుల ప్రశ్నలకు జవాబుచెబుతూ, తాను మాస్కోలో ఒక వారం రోజులుంటానని, అటు తర్వాత కొన్ని సోవియట్ ఆసియా రిపబ్లిక్కులు సందర్శించు తానని చెప్పారు.

శ్రీమతి గాంధి బ్రిటిష్‌రాణి పట్టాభిషేక మహోత్సవాన్నికూడ సందర్శిస్తారు.

6—5—53

శ్రీదుర్గాకళామందిరం

తండ్రి

బి. యస్. సరోజ, ప్రేమనజీర్

మూడు ఆటలు

శ్రీమారుతి సినిమా

కన్నతల్లి

జి. వరలక్ష్మి, నాగేశ్వరరావు వగైరా

మూడు ఆటలు

శ్రీ లీలామహల్

STRANGE WORLD

మూడు ఆటలు

శ్రీ సరస్వతి

అమ్మలక్కలు

యస్. టి. రామారావు, పద్మిని

రెండు ఆటలు

సుందరయ్యగారి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

బాధ్యత వహించాలి. ఈ ద్రోహాన్ని తెలుగు ప్రజలు ఎన్నటికీ మరచిపోరు.

రంగా పార్టీ మోసం

గత ఎన్నికలలో కోటలుదాటే వాగ్దానాలుచేసిన రంగా పార్టీ, ఎన్నికల తర్వాత కాంగ్రెసును బలపరచి తిరిగి భూస్వాముల పెత్తనాన్ని రక్షించింది. రంగాపార్టీ అసలు భూస్వాములపార్టీయేనని, అతను పుట్టిపెరిగిన ప్రాంతంలోని ప్రజలకు పూర్తిగా తెలుసు. అందుకనే ఆ జిల్లాలో ఒక్క సీటుకూడా రాలేదు. ప్రజా వుద్యమం బలహీనంగావున్న శ్రీకాకుళం, విశాఖ జిల్లాలోమాత్రం కల్లబొల్లికబుర్లతో ప్రజలను మోసగించి కొన్నిసీట్లు తెచ్చుకున్నారు. ఆవోట్లతో ఆనాడు రాజాజీని బలపరచి కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించారు. తిరిగి ఈనాడు కాంగ్రెస్‌లో అసోసియేట్ సభ్యులుగా చేరి, తిరిగి నూతనాంధ్రలో కసాయి కాంగ్రెసు పాలనకు పట్టం గట్టి పూనుకొన్నారు.

ఇక ప్రకాశంగారి ప్రజాపార్టీ విషయం. ఈయనగారి పాతచరిత్ర మనం ఎన్నడూ మరచిపోలేదు. 1947 ప్రజాభక్షణచట్టం, గాజుల్లంకకాల్పులు మొదలయిన వెప్పటికీ మనస్మృతి పథాన్నుంచి చెరగిపోవు. కాని ఎన్నికల అనంతరం ప్రజలకుపయోగకరమైన కనీస కార్యక్రమప్రాతిపదికపైఐయనతో కలిసి పనిచేయడానికి అంగీకరించాం.

అటు తరువాత పంతులుగారు విజయనగరం రాజాతో విద్యుమం దారు. ఈయనకు ఏటేటా 40 లక్షల ఆదాయం. ఈ ఆసరాతో ఆంధ్రలో ఏమీ బలంలేని 'రాజాగారి సోషలిస్టులు' కొన్ని సీట్లు గెలుచుకున్నారు. ఈ సోషలిస్టులకు ప్రధాన శత్రువు లెవరో తెలుసా? కమ్యూనిస్టులు! భూస్వామ్య విధానం రద్దుచేసి, దున్నేవానికే భూమి నివ్వాలని కమ్యూనిస్టులు కోరుతారు. ఇది రాజాగారికి గిట్టదుగా మరి? అంచేత సోషలిస్టులు యిసుమడించిన అక్కసుతో కమ్యూనిస్టు వ్యతిరేక విషప్రచారానికి పూనుకున్నారు.

వీరంతా కలిసి యీనాడు కాంగ్రెసును అధికారంలోకి తేవడానికి పదవుల పంపకం ప్రాతిపదికపై మంతనాలు సాగిస్తున్నారు. ఈ పార్టీల అపవిత్ర కలయిక ప్రధానోద్దేశ్యం ప్రజలపై దాడి చేయడమే.

నిలదీసి నిగ్గదీయండి

ఈ పరిస్థితులలో 140 మంది శాసన సభ్యులలోను వాళ్ళు 90 మంది, కమ్యూనిస్టులు 50 మంది మాత్రమేనని ఎవరూ నిరాశ చెందనవసరంలేదు. ప్రజలు అప్రమత్తతతో వారి కుట్రలను భగ్నం చేయాలి. కాంగ్రెసుతో కలసి ప్రజలకు ద్రోహం చేసిన యీ పార్టీల నాయకులను నిలవేసి నిగ్గదీయండి. వాగ్దానాలు భగ్నంచేసిన ప్రబుద్ధులకు ఆంధ్ర ప్రజా జీవితంలో స్థానం లేదని మనమంతా ఘోషించాలి" అని సుందరయ్యగారు ఉద్బోధించారు.

తరువాత శ్రీ సుందరయ్యగారు రైతు, కూలీలమధ్య చీలికలు పెట్టడానికి కాంగ్రెసు నాయకులు చేస్తున్న యత్నాలను నిశితంగా విమర్శించారు.

వారింకా యిలా అన్నారు:

"మనం యీ కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నంచేస్తుండాలి. భూస్వాముల అదనపు భూమిని, వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు పంచాలనే డిమాండు చేయాలి. అదనపుభూమి అంటే ఏమిటి? 20 ఎకరాలు పైబడి వున్నవారు, మన ప్రాంతంలో యీ వర్గంక్రిందికి వస్తారు. చరిత్ర పాఠాలను తెలుసుకొని, ఈపద్ధతికి ఈభూస్వాములంగీకరిస్తే మంచిదే. లేదా నిర్బంధంగానైనా 20 ఎకరాలుంచి మిగతాభూమిని స్వాధీనం చేసుకోవాలని వుంటుంది. తెలంగాణా రైతుసంఘం కూడా ఈ సమస్యపై కొన్ని సూచనలు చేసింది. రెండు పంటలు పండే భూమి 10 ఎకరాలు, ఏకపంట భూమి 15 ఎకరాలు, వుంచి మిగిలినది పంచాలని సూచించింది. గాబట్టి భూస్వాముల పరిస్థితులవగాహన చేసుకొని యిందుకంగీకరిస్తారని ఆశిస్తాం. వ్యతిరేకించారా, వారి ఆటలు సాగకపోగా, వారిభవిష్యత్తు అంధకారబంధురంగా తయారౌతుందని నా హెచ్చరిక.

మన వ్యవసాయకూలీల పరిస్థితి బాగుపడాలంటే వైనా, సోవియట్లవలె భూస్వామ్యవిధానాన్ని, వడ్డీవ్యాపారాన్ని రద్దుచేయాలి. పాతరుణాలపై మారిటోరియం ప్రకటించాలి. మన కనీసవేతనం నిజానాదం అమలుజరగాలన్నా, కౌలురేట్లు తగ్గాలన్నా పరిస్కారం గావలసిన ప్రధానసమస్య భూమి పంపకం. మనం మొదటినుంచీ కూలీలుగానేలేము. ఇకముందుకూడా ఎల్లకాలమూ కూలీలుగానే ఉండనవసరంలేదు."

చేనేత పారిశ్రామికుల నిరుద్యోగం, విషయం ప్రస్తావిస్తూ, దీనికి పరిస్కార మార్గం నూలు మిల్లుధరకు సప్లయిచేసి, తయారయిన సరుకుసక్రమ మజూరీ గ్యారంటీ చేసి ప్రభుత్వమే కొని, అమ్మాలి అన్నారు.

అదేవిధంగా గత కార్మికుల ఆర్థిక పరిస్థితి బాగుపరచకుండా, మధ్య నిషేధం అమలు జరుపబూనడం వారి పొట్ట గొట్టటమేనని సుందరయ్యగారన్నారు.

తరువాత అమెరికా సామ్రాజ్యవాదుల యుద్ధ ప్రయత్నాలను వివరించి ఫ్రాన్సుదేశంలో యుద్ధకేంద్రాలస్థాపనను వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఆందోళన సాగించాలని ఉద్బోధించి కరతాళ ధ్వనులమధ్య సుందరయ్యగారు తమ ప్రసంగాన్ని విరమించారు.

ప్రజాసభ సమావేశం

న్యూఢిల్లీ, మే 4

ప్రజాసభ ప్రస్తుత సమావేశం ఈ నెల 15 వ తేదీతో ముగించబడుతుందని తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితినిబట్టి ప్రజాసభ ఆగస్టులో తిరిగి సమావేశం కాగలదని భావించబడుతోంది.

ఇరాన్‌లో రాజకీయ సంక్షోభం

టెహరాన్, మే 4

ఇరాన్ పార్లమెంటు వ్యవహారాలు మళ్ళీ సంక్షోభంలో పడుతున్నాయి. సమావేశానికి అవసరమైన కనీస సభ్యుల సంఖ్య 69 గురికీ ఒక్కరు తక్కువైనారు.

కొన్ని నెలలుగా ఇరాన్ ప్రధానికి, రాజు షాకూ మధ్య ప్రతిష్టంభన పెంపొందుతోంది. దీనికి తోడుగా ఈ మధ్య పోలీసు శాఖాధికారి అఫ్షర్తూస్ హత్యచేయబడ్డాడు. ఈ హత్య ప్రేరేపకులలో ముఖ్యుడుగా శాసన సభ్యుడు డాక్టర్ బాఖై పేర్కొన బడ్డాడు. బాఖై ఈఆరోపణలను ఖండించాడు. ప్రభుత్వ ప్రతికూల సభ్యులందరినీ, తన అనుయాయులందరినీ పార్లమెంటుకు హాజరుకమ్మని విజ్ఞప్తిచేశాడు. పార్లమెంటులో తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకొంటానన్నాడు.

నిర్బంధ పద్ధతులద్వారా పోలీసులు భోగట్టా సంపాదించి ప్రభుత్వం తనపై ప్రకటన చేసిందని బాఖై అన్నాడు.

డాక్టర్ బాఖై పార్లమెంటు హక్కుల ప్రకారం అరెస్టు చేయబడలేదు. ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తనను కేసులో ఇరికించడానికి కమ్యూనిస్టులు కుట్రపన్నారని అన్నాడు. రహస్య పోలీసు శాఖా ప్రధాని మేజర్ సదేరీ కమ్యూనిస్టు అని కూడా